## కొల్లూరు టుబి హెచ్ కేలో అన్ని రకాల వసతులు కల్పించాలి



తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
శనివారం 08 ఫిబ్రవరి 2025
పేజీలు-20

# తెలంగాణలో ఎన్నికల ఫీవర్

- ఫిబ్రవరి 11న కలెక్టర్లతోఈసీ సమావేశం
- గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలపై జోరుగా చర్చలు
- ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావాహులు ఎదురు చూస్తున్నారు
- మరో 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ కానుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హింట్
- స్థానిక సంస్థల ఎన్నికలకు వేగంగా ఏర్పాట్లు
- పోలింగ్ కేంద్రాలు,బ్యాలెట్‌బాక్స్‌లు, బూత్‌లు సిద్ధం
- ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ

హైదరాబాద్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ఫీవర్ మెదలైంది. గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. మరో 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ కానుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హింట్ ఇచ్చారు. తాజాగా.. రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక అప్డేట్ ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికలకు వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. పోలింగ్ కేంద్రాలు,బ్యాలెట్‌బాక్స్‌లు, బూత్‌లు సిద్ధం కాగా.. ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కూడా ప్రారంభించింది.ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, పోలింగ్ సిబ్బంది నియామకానికి తెలంగాణ ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు సైతం జారీ చేసింది. బీసీ ప్రత్యేక కమిషన్ త్వరలోనే రిజర్వేషన్ల ఖరారుపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. ఆ నివేదిక ఆధారంగానే ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి ఎన్నికల సంఘానికి ఇవ్వనుంది. ఆ రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదలకు సిద్ధమైంది. పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే శిక్షణను ప్రారంభించారు. ముందగా.. ప్రతి జిల్లాకు 10 మంది చొప్పున మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇచ్చారు. వీరి ద్వారా జిల్లాల్లోని మిగితా సిబ్బందికి శిక్షణ ఇప్పించనున్నారు. - మిగతా2లో



## పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఓ వరం

పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఒక వరమని కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఏనుముల తిరుపతి రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు మద్దూర్ కొత్తపల్లి మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు



## రోడ్డు ప్రమాదాల నివారణకు సూచికల బోర్డ్సు ఏర్పాటు



# యంత్రాలను వినియోగించి, లక్ష్యాలను అధిగమించాలి

**కమాన్ పూర్ :** యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రత తో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని సింగరేణి సంస్థ రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. శుక్రవారం ఓసిపి-1 ఉపరితల గని నందు ట్రాక్టర్ ఇండియా లిమిటెడ్ కంపెనీ కి చెందిన 40 టన్నుల సామర్థ్యం గల సుమారు 1 కోటి 73 లక్షల విలువ చేసే నూతన క్రేన్ యంత్రాన్ని రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త యంత్రాలను కొనుగోలు చేయుట కొరకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. సంబంధిత ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకొని భద్రత తో కూడిన ఉత్పత్తి నీ అందరము కలసికట్టుగా పనిచేసి సాధించుకోవాలని, యంత్రము లో ఏవైతే రక్షణ పరికరాలు అమర్చి ఉన్నాయో వాటిని అవసరము వచ్చినప్పుడు తూచా తప్పక ఉపయోగించి ప్రమాదాలు జరుగకుండా భద్రత తో పనిచేయాలని యంత్రంలో చిన్న మరమత్తు పని ఉన్నా త్వరగా రిపేరు చేయించుకోవాలని, భద్రత, జాగ్రత్త చర్యలను తూచా తప్పక పాటించాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ సింగరేణి లోనే ఓసిపి-1 ముందు ఉంటుందని, మున్ముందు కూడా ఇలాగే ఉండాలని అన్నారు. అనంతరం బ్రేక్ లో ఉన్న కోమట్సు డంపర్ ను మరమత్తు చేసి అందుబాటులోకి తీసుకు వచ్చి సంస్థ కు సుమారు కోటి రూపాయలు అదాచేసిన ఉద్యోగుల బృందానికి ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, శ్రీనివాసరావు, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, ప్రాజెక్ట్ అధికారి జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎ.ఉదయ్ భాస్కర్, మేనేజర్ ఉదయ్ హోరిజన్, బేస్ వర్క్ షాప్ ఇంఛార్జి జీ.వి.సత్య నారాయణ, పిట్ కార్యదర్శులు డి.టి.రావు, సదానందం, లతో పాటు ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాలు అరికట్టడంలో ప్రభుత్వ అధికారుల వైఫల్యం

**వలసలను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం**

**మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్**

**నరసరావుపేట :** పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం చంద్రబాబు నాయుడు కాలనీ చెందిన పేదలు పొట్టకూటి కోసం ఉదయాన్నే నరసరావుపేట నుండి చిలకలూరిపేట వైపు మిరపకాయలు కోయటానికి ఆటోలో వెళుతూ ఉండగా కనపర్తి దగ్గరకు వెళ్ళేసరికి అతివేగంగా వస్తున్న ఒక లారీ ఆటోని క్రాస్ చేస్తూ జరిగిన ప్రమాదంలో 18 మంది పేద వలస కూలీలు ప్రమాదానికి గురి అయ్యారు. తదుపరి నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స నిమిత్తం తీసుకురాగా ఒకరికి ఇబ్బందికరంగా ఉందని కొంతమందికి కాళ్లు చేతులు విరగటాన్ని చెప్పిన వైద్యులు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ బాధితులను పరామర్శించారు. సంఘటన జరిగిన విషయాలపై జాన్ పాల్ పరిశీలించారు. అనంతరం జాన్ పాల్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం వలస కూలీలను అరికట్టడానికి ఏర్పాటుచేసిన ఉపాధి హామీ పథకం నీరు గారి పోవటం, ఆపదకు పేదలకు ఉపయోగపడకటం వలన, వలస కూలీలుగా చుట్టుపక్కల ప్రాంతాలకు పొట్టకూటికోసం ప్రతిరోజు ఉదయాన్నే వందలాదిమంది పేదలు ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. వారికి ఉపాధి కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం చెందాయని జాన్ పాల్ అన్నారు. అలాగే ప్రతిరోజు హైవేలలో యాక్సిడెంట్లు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో వాటిని నివారించడంలో ప్రభుత్వ అధికారులు విఫలం చెందారని, ప్రభుత్వం వలస కూలీలలో అరికట్టటానికి ప్రభుత్వాలు కృషి చేయాలని, ఇటువంటి ప్రమాదాల వలన కుటుంబాలు రోడ్డున పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ ప్రభుత్వాన్ని చేశారు. క్షతగాత్రులను పరామర్శించిన వారిలో మాల మహానాడు నరసరావుపేట నియోజకవర్గం వర్కింగ్ అధ్యక్షుడు వుస్తేల జయరావు, కొండా ప్రకాష్ తదితరులు వున్నారు.



## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం ఇంచార్జి కొలన్ హన్మంత్



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 7(ప్రజా జ్యోతి )
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాచుపల్లి వాసులు కేసి రెడ్డి బల్ రెడ్డి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్తోమత లేదు అని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- ల సీఎం సహాయనిధి – ఎల్వోసీ ని మంజూరి చేయించారు. లిరూ 2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు ) సీఎంర్ఫ్ - లోక్ మంజూరి పత్రాలను కేసి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో న్. ఎం. సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, అంజాద్, పద్మ రావు, మోహన్, న్. స్. యూ. ఐ నాయకులు గొంగుల నవీన్ పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 7(ప్రజా జ్యోతి )
దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్స రెడ్డి శ్రీనివాస రెడ్డి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి పూజలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారుదు

## టీజీవో రాష్ట్ర కోశాధికారి శ్రీ మందాడి ఉపేందర్ రెడ్డి గారి కుమార్తె వివాహాము హాజరై వధూవరులను ఆశీర్వదించి

ఫిబ్రవరి 7(ప్రజా జ్యోతి )



ఈరోజు పెద్ద అంబర్పేట్ నిధి కన్వెన్షన్ హాల్లో టీజీవో రాష్ట్ర కోశాధికారి శ్రీ మందాడి ఉపేందర్ రెడ్డి గారి కుమార్తె వివాహాము హాజరై వధూవరులను ఆశీర్వదించి. టి జి ఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు గారు ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.శ్యామ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు M.B. కృష్ణ యాదవ్ కార్యదర్శి ఖాదర్. సిటీ అధ్యక్షులు వెంకట్ నిరంజన్ రెడ్డి కేంద్ర సంఘ నాయకురాలు దీపా రెడ్డి. శిరీష రెడ్డి డాక్టర్ నవీన్ జ్యోతి స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు

# పరికిచెరువును కాపాడుకుందాం.





-చెరువుల పరిరక్షణ కమిటీ

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 7(ప్రజా జ్యోతి )
జగద్గిరిగుట్ట,కూకట్పల్లి, గాజులరామారం ప్రాంతాలకు విస్తరించి ఉన్న పరికిచెరువు నేడు అన్యాక్రాంతమయితుందని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని, ఒకవేళ కాపాడుకోలేకపోతే గత సంవత్సరం బెంగళూరులో జరిగినటువంటి ఆ నీటి కొరత ఏర్పడి ప్రజలు మంచినీటి కోసం అల్లాడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కాబట్టి గాజులరామారం, కూకట్పల్లి,జగద్గిరిగుట్ట ప్రాంతవాసులందరూ ఈ చెరువు పరిరక్షణ కొరకు తమ వంతుగా పాటుపడాలని నేడు మక్దుమ్ నగర్ లో చెరువుల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. 62 ఎకరాలు,ఉండాల్సిన పరికిచెరువు నేడు కబ్జాలు గురి కావడం వల్ల 10 నుంచి 15 ఎకరాల లోపు మాత్రమే ఉన్నదని ఇప్పటికైనా దీన్ని కాపాడుకో లేకపోతే రానున్న రోజుల్లో సమస్యలు ఏర్పడతాయని కాబట్టి వెంటనే పరికిచెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రజల సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్ ని ఏర్పాటు చేస్తే ఉపయోగపడుతుందని కమిటీ భావించింది. మూడు వారాల క్రితం హైడ్రా కమిషనర్ పరికిచెరువుని సందర్శించి పరికిచెరువును కాపాడుతానని గత సమావేశంలో కూడా చెప్పడం జరిగింది కానీ నేడు మళ్లీ భూకబ్జాదారులు పరికిచెరువులో మట్టిని పోసి పుడుస్తున్నారని ఈ విషయాన్ని మళ్లీ ఒకసారి హైడ్రా కమిషనర్ రంగనాథ్ , అదేవిధంగా ప్రజాదర్బార్ లో కూడా కంప్లైంట్ చేసి పరికిచెరువు కాపాడటం పనిచేస్తామని, దానికి రాజకీయ పార్టీల నాయకులు,పార్టీలకు అతీతంగా నాయకులందరూ కలిసి రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెరువుల పరిరక్షణ కమిటీ సభ్యులు ఉమా మహేష్, సాయి కుమార్ పంతుల, పవన్, జంబు,మోహన్ ప్రభాకర్ పాల్గొన్నారు

## కొంపల్లి దుర్గమ్మ మహంకాళి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ కె.పి.వివేకానంద

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 7(ప్రజా జ్యోతి )
ఈ కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులోని దుర్గమ్మ ఆలయంలో ఘనంగా నిర్వహించిన దుర్గమ్మ మహాకాళి కళ్యాణోత్సవం వేడుకలలో ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వివేకానంద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొంపల్లి ప్రజల శాంతి, సమృద్ధి, ఆరోగ్యాన్ని ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం భక్తులతో మాట్లాడిన ఆయన, “ఇటువంటి భక్తి కార్యక్రమాలు ప్రజల మనోభావాలకు శక్తినిచ్చేలా, సమాజంలో సానుకూల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా ఉంటాయి” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ జంధా మంజుల కుమార్ గౌడ్,



కృష్ణా గౌడ్, లక్ష్మణ్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## “మొదటి ప్రయత్నంలో సివిల్స్ సాధించడం ఎలా” సెమినార్ లయోలా అకాడమీలో నిర్వహణ

హైదరాబాద్, ఆల్వాల్: వింగ్స్ మీడియా మరియు జి5 మీడియా గ్రూప్, 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ సహకారంతో “మొదటి ప్రయత్నంలో సివిల్స్ సాధించడం ఎలా” అనే అంశంపై లయోలా అకాడమీలో శుక్రవారం ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా, 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ శ్రీ పి. కృష్ణ ప్రదీప్ మాట్లాడుతూ, సమాజ సేవ కోసం అధికారాలను వినియోగించుకునే సివిల్ సర్వెంట్ పాత్రను వివరించారు. సివిల్ సర్వీసెస్ లక్ష్యాన్ని చేరుకోవడంలో నిబద్ధత, పట్టుదల, సేవా దృక్పథం ఎంతో కీలకమని నొక్కి చెప్పారు. రోడ్డు రవాణా సదుపాయం లేని గ్రామానికి వంతెన నిర్మించిన ఐఏఎస్ అధికారి రేవు ముత్యాల రాజు సేవా భావానికి ఉదాహరణగా పేర్కొన్నారు. 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ మరియు చీఫ్ మెంటర్ డాక్టర్ భవానీ శంకర్ మాట్లాడుతూ, యూపీఎస్సీ పరీక్ష విధానం గురించి వివరిస్తూ, సివిల్స్ విజయం ఐఐటీల్లో చదివిన విద్యార్థులకే పరిమితం కాకుండా, అన్ని విద్యా నేపథ్యాల నుండి వచ్చిన వారికి సాధ్యమే అని పేర్కొన్నారు. సరైన ప్రణాళిక, క్రమశిక్షణ, మౌలిక కాన్సెప్ట్లపై పట్టు ఉంటే ఏ విద్యార్థి అయినా సివిల్స్లో రాణించగలరని



చెప్పారు. ఈ సందర్భంగా, 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ బృందం రచించిన సివిల్ సర్వీసెస్ పుస్తకాలను లయోలా అకాడమీ ప్రిన్సిపాల్ ఫాదర్ డాక్టర్ N.B. బాబు S.J ఆవిష్కరించారు సదస్సులో విద్యార్థి వ్యవహారాల డీన్ శ్రీ సరశ్చంద్ర, డాక్టర్ పి. సాయి మమత (విద్యార్థి వ్యవహారాల సమన్వయకర్త), శ్రీమతి భారతి (అసిస్టెంట్ ప్రొఫెసర్, మాస్ మీడియా) తో పాటు అధ్యాపకులు డాక్టర్ భవానీ, డాక్టర్ షఫీక్ అహ్మద్ పాల్గొన్నారు. వింగ్స్ మీడియా మరియు జి5 మీడియా తరపున శ్రీ గిరి ప్రకాష్, శ్రీ గణేష్ హాజరయ్యారు.

# మొయినాబాద్ నూతన మున్సిపల్ కమిషనర్ ను కలిసిన సీఐటీయూ యూనియన్ నాయకులు

**-సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**మొయినాబాద్ ఫిబ్రవరి 07 ( ప్రజా జ్యోతి )**



మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని స్థానిక అజీజ్ నగర్ లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నూతన మున్సిపల్ కమిషనర్ గారిని కలవడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఏ సమస్య ఉన్నవారికి తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అండగా ఉంటుందని అన్నారు మొయినాబాద్ నూతన పురపాలక సంఘంగా ఏర్పడిందని మొయినాబాద్ పురపాలక సంఘం పారిశుద్ధ్య పనులలో కార్మికులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని పురపాలక సంఘంలో ఉన్నటువంటి ప్రజలకు అంటు రోగాలు రాకుండా పకడ్బందీగా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తారని అన్నారు అదేవిధంగా నూతన మున్సిపల్ ఏర్పడిన సందర్భంగా కార్మికులకు యూనిఫామ్స్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు రత్నం, సుధాకర్, మాణిక్యం, లింగం, నరసింహ, యేసు ,తదితరులు పాల్గొన్నారు.

# రిసోర్స్ మేనేజ్‌మెంట్ సంస్థ ఎడ్జ్‌ను కొనుగోలు చేసిన గ్లోబల్ ఏఐ దిగ్గజం ఫినోమ్

**ముషీరాబాద్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి) :**




గ్లోబల్ ఏఐ దిగ్గజం ఫినోమ్ బెంగళూరుకు చెందిన టాలెంట్ మొబిలిటీ, రిసోర్స్ మేనేజ్‌మెంట్ సంస్థ 'ఎడ్జ్'ను కొనుగోలు చేసినట్లు ఫినోమ్ సీఈఓ, సహ వ్యవస్థాపకులు మహే బాయిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరెస్ట్ గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ శరత్ హరి తోకలసి ఆయన మాట్లాడుతూ ఈ కొనుగోలు ద్వారా ప్రొఫెషనల్ సర్వీసెస్, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్(జీసీసీ) కోసం ఫినోమ్ యొక్క వర్క్‌ఫోర్స్ ఇంటెలిజెన్స్ పరిష్కారాలు మరింత బలపడనున్నాయని పేర్కొన్నారు. ఏఐ, ఆటోమేషన్ ద్వారా హెచ్ఆర్ టీమ్‌లు విస్తృత స్థాయిలో అద్భుతమైన అనుభవాలను అందించ గలుగుతాయన్నారు. ప్రొఫెషనల్ సర్వీసెస్ కంపెనీలు, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్‌కు మెరుగైన పరిష్కారాలను అందించేందుకు ఈ కొనుగోలు కీలకంగా మారిందని తెలిపారు. వచ్చే రెండేళ్లలో సంస్థ హైదరాబాద్, విశాఖ, బెంగళూరులోని తమ కార్యాలయాల్లో ఉద్యోగుల సంఖ్యను రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా మరిన్ని కార్యాలయాలను ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సూచికల బోర్డ్స్ ఏర్పాటు ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి






**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):**

జాతీయ రహదారి 167 పై జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో బొందలకుంట,మఖ్తల్ పట్టణ క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు సూచికలను, స్పీడ్ బ్రేకర్స్, బరికేట్స్ ఏర్పాటు చేసి వాహనదారులకు స్పష్టంగా కనిపించే విధంగా చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలు నడిపించే సమయంలో రహదారిపై సైన్ బోర్డ్స్ గమనిస్తూ వాహనాలు నడపాలని, మితి మీరిన వేగంతో వాహనాలు నడపరాదని తెలిపారు. వాహనదారులు సీట్ బెల్టు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**అడ్డాకుల, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)**



అడ్డాకుల మండల పరిధిలోని కందూరు గ్రామంలో మాంది పేట మన్నెమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిజెపి సీనియర్ నాయకులు, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాటవరం శంకర్, ఆర్టీసీ మన్యం, వెంకటయ్య, బుచ్చయ్య, మహేష్, ఆనంద్, రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కల్హేర్ యాసంగి 'పంట సాగు వివరాలను నమోదు చేసుకోవాలి'. వ్యవసాయ శాఖ. అధికారి వెంకటేశం.



**కల్హ్ ర్. 7 ఫిబ్రవరి ప్రజా జ్యోతి...**

సంగారెడ్డి జిల్లాలోని మండలం కల్హ్ ర్ లో యాసంగిలో సాగు చేస్తున్న పంటల వివరాలు తప్పనిసరిగా రైతులు నమోదు చేసుకోవాలని కల్హేర్ మండల వ్యవసాయ అధికారి వెంకటేశం రైతులకు సూచించారు. కల్హ్ ర్ మండల పరిధిలోని రాపర్తి గ్రామంలో వరి జొన్న తదితర పంటల వివరాలు ఆన్ లైన్లో పంట సాగు రైతుకు సంబంధించిన వ్యవసాయం చేస్తున్న పంట వివరాలను నమోదు చేశారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారి కృష్ణవేణి, రైతులు పరంధాములు, లక్ష్మణ్, రైతు సోదరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎం.ఈ.ఓ. శ్రీనివాస్



**కల్హ్ ర్. 7. ఫిబ్రవరిట ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం మార్డి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎం.ఈ.ఓ .ఈ శ్రీనివాస్ సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, పాఠశాల రికార్డులు, విద్యార్థులు చదువుతున్న తీరును పరిశీలించారు. ఎంఈవో మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని. ప్రత్యేకంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు పట్ల శ్రద్ధ వహించి మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక అల్పాహారం పథకాన్ని ఉపయోగించుకొని పదో తరగతి పిల్లలకు మంచి విద్య బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసి విద్యార్థులకు రుచి వివరాలను అడిగి తెలుసుకున్నారు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



అడ్డాకుల, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)

గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ను శుక్రవారం సాయంత్రం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 ను జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని, గోర్ బోలి నీ భారత రాజ్యాంగం 8 వ షెడ్యూల్ లో చేర్చాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హర్యానాయక్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ నాయక్, రవి రాథోడ్, హర్యానాయక్, టీచర్ రవినాయక్, హెంచెందర్, రాములు, సంజీవ రెడ్డి, పాల్గొన్నారు..

## ప్రజాజ్యోతి కథనానికి స్పందించిన అధికారులు






ప్రజాజ్యోతి
07 Feb 2025 - Page 16
కాళేశ్వరం మట్టి.. ఖాళీ
నర్సాపూర్(ప్రజాజ్యోతి)
కాళేశ్వరం మట్టి ఖాళీ,అవసరాలకు అనుగుణంగా విచ్చలవిడిగా యదేచ్ఛగా కాళేశ్వరం మట్టిని ఖాళీ చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర తొలి,మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రారంభించిన కాళేశ్వరం ప్రాజెక్టును ప్రస్తుత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పనులను నిలిపివేయడంతో 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే'... అనే విధంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ కానవస్తుంది. మండల పరిధిలోని రెడ్డిపల్లి శివారులోని కాళేశ్వరం ప్రాంతం నుండి విచ్చలవిడిగా అక్రమార్కులు కాళేశ్వరం మట్టిని ఖాళీ చేస్తున్నారు.పగలు రాత్రులు అనే తేడాలేమీ లేవు.అవసరానికి అనుగుణంగా మట్టిని కాజేస్తూ జేబులు నింపుకుంటున్నారు.సంబంధిత శాఖ అధికారులు స్పందించి అక్రమ కాళేశ్వరం మట్టి తవ్వకాలను నిలిపివేయాలని స్థానికులు కోరారు.

అవసరాలకు అనుగుణంగా విచ్చలవిడిగా'కాళేశ్వరం మట్టి..ఖాళీ' చేస్తున్నారని గురువారం'ప్రజాజ్యోతి'పత్రికలో వచ్చిన కథనానికి సంబంధిత కాళేశ్వరం అధికారులు స్పందించారు. కాళేశ్వరం EE,AE అధికారుల వివరణ ప్రభుత్వ మరియు మైనింగ్ అనుమతులు లేకుండా మట్టిని,రాతిని తరలిస్తే తగు చర్యలకు బాధ్యులవుతారని కాళేశ్వరం ఈఈ రవీంద్ర కిషన్, ఏఈ మధులత హెచ్చరించారు.రెడ్డిపల్లిలోని కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజ్ 18 చుట్టుపక్క ప్రాంతాల నుండి రాత్రి,పగలు అనే తేడా లేకుండా అనుమతులు లేని మట్టిని తరలిస్తున్నటువంటి ట్రాక్టర్లను,జెసిబిలను,సీజ్ చేసి పోలీస్ స్టేషన్లో అప్పగించి రిమాండ్ విధించబడుతుంది. అనుమతులకు విరుద్ధంగా కాళేశ్వరం మట్టిని తరలిస్తే ట్రాక్టర్లు,లారీలు,జేసిబి యొక్కలైసెన్సు లను స్వాధీనపరచుకుని బయటకి రాకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఓ వరం







-మద్దూర్,కొత్తపల్లి మండలంలో కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఫిబ్రవరి07:

పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఒక వరమని కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఏనుముల తిరుపతి రెడ్డి అన్నారు.శుక్రవారం రోజు మద్దూర్ కొత్తపల్లి మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఓ వరం అని అన్నారు.మద్దూర్ కొత్తపల్లి మండల కేంద్రంలో మద్దూర్108,కొత్తపల్లి62 వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మీ పథకం,మరియు ఆరు గ్యారంటీలు అమలు చేస్తూ పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలకు రూపకల్పన చేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పలు అభివృద్ధి పథకాలను అమలు చేస్తు ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాడ ప్రత్యేక అధికారి వెంకటరామిరెడ్డి,కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది బీములు,మద్దూర్ తహసిల్దార్ మహేష్ గౌడు,కొత్తపల్లి తాసిల్దారు జయరాములు, ఆర్ఐ అమరేందర్,పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు,మాజీ జడ్పీటీసీ రఘుపతి రెడ్డి,తిరుపతి రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,మహేందర్ రెడ్డి,రమేష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ఎండి రహీం, యాజిన్,సి.చంద్రప్ప,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

అడ్డాకుల ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)



అడ్డాకుల, మూసాపేట, భూత్పూర్ మండలాలలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి శుక్రవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. భూత్పూర్ మున్సిపాలిటీలోని 4, 5, 9, 10 వ వార్డులు, శివాలయం, పాతగేరి, నల్లగుట్ట తాండ, మీట్యతాండ, వాల్య తాండ, బొట్లగడ్డ తాండ, నక్కలబండ తాండ, శేరిపల్లిలలో గ్రామాలలో సి.సి రోడ్లు, మురికి కాలువల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఊర చెరువు సమీపంలో ఉన్న డైన్ నుండి శివాలయం, శివాలయం వద్ద వున్న కల్వర్టు నుంచి నాగర్ కర్నూల్ రోడ్డు వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ వరకు మేజర్ స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం భూత్పూర్ మున్సిపాలిటీ అవసరాల కోసం కొత్తగా తీసుకున్న ట్రాక్టర్, వాటర్ ట్యాంకర్ లను ప్రారంభించి, మహిళా సంఘాలకు కోటి రూపాయల రుణాలను పంపిణీ చేశారు. అనంతరం మూసాపేట, అడ్డాకుల మండలం కొత్తగా మంజూరైన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను అందజేశారు. అడ్డాకుల మండలంలోని రాచాల గ్రామంలో ఏర్పాటు చేసిన ఎద్దుల బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కందూర్ నాగిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట శ్రీహరి, డిసిసి కార్యదర్శులు గంగుల విజయ మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, మూసాపేట, అడ్డాకుల, మండల అధ్యక్షులు శెట్టి శేఖర్, తోట శ్రీహరి, నాయకులు తిరుపతయ్య యాదవ్, దోనూరు హేమవర్ధన్ రెడ్డి, సునీత్ కుమార్, దశరథ రెడ్డి, వేఘనాథ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి

అడ్డాకుల, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)



అడ్డాకుల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన మునగాల బోసు, బలిజపల్లి గ్రామానికి చెందిన నరసింహ, ఎర్రజమని మొగులయ్యలు ఇటీవల ప్రమాదానికి గురై ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. శుక్రవారం సాయంత్రం అడ్డాకుల మాజి జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి బాధితుల కుటుంబాల ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, ఎలుసరి బాలరాజు, మేస్త్రి దానియేలు, చంద్రకాంత్ (బాబు), కిన్నెర దానియేలు, మహేష్ యాదవ్, డి. శ్రీనివాస్ యాదవ్, మనోహర్, రమేష్, ప్రశాంత్, పెద్దమందడి మాజీ ఎంపీపీ దయాకర్, మాజీ సర్పంచ్ లు సుమతమ్మ భీమ్ రెడ్డి, పద్మ, మాజీ ఎంపీటీసీలు రామచంద్రయ్య, గణేష్, సింగల్ విండో డైరెక్టర్ రాజవర్ధన్ రెడ్డి, శ్రీధర్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సుగురు నరసింహ, కోట్ల గురు భాస్కర్ రెడ్డి, కోట్ల రవీందర్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఆంజనేయులు, యూత్ ప్రెసిడెంట్ శివ, చంద్రయ్య, కురుమూర్తి, పాల్గొన్నారు.

# పల్లెల్లో సక్సెస్ గా ఎడ్ల వ్యాపారం



-నెల రోజులుగా చంద్రవంచలో మకాం

-రూ 1లక్ష 60 వేల డిమాండ్ పలుకుతున్న జోడెడ్లు

-17 ఏండ్లగా ఇదే వ్యాపారం నిర్వాహకుడు రఫీ

తాండూర్ ఫిబ్రవరి 7ప్రజా జ్యోతి :-

వికారాబాద్ జిల్లా బంట్వారం మండల కేంద్రానికి చెందిన రఫీ గత పదిహేడేండ్లుగా ఎడ్ల వ్యాపారం చేస్తూ జీవనోపాధి సాగిస్తున్నాడు. జిల్లాలోని అనేక ప్రాంతాలలో ఎడ్లను విక్రయిస్తు తన వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు . రైతులకు ఎంతో ఇష్టమైన ఎడ్లను అందుబాటులో ఉంచి విక్రయాలు జరుపుకోవడంతో ఎలాంటి మోసాలకు గురి కాకుండా సాధారణమైన ఎడ్లు లభించడం సంతోషాన్నిస్తుందని రైతులు సైతం చెబుతున్నారు . ప్రధాన నగరాలలో ఏర్పాటుచేసె అంగడి బజార్లో ఎడ్లను విక్రయిస్తూ గ్రామీణ ప్రాంతాలలో రైతులకు అందుబాటులో ఉంటున్నానని చెప్పాడు.ఒక్కో ఎద్దుకు సాధారణంగా లక్ష



యాభై వేలు కూడ ఉన్నట్లు చెప్పాడు. మహారాష్ట్ర అలీ మార్కెట్ నుంచి మంచి మేలు రకమైన జాతికి చెందిన ఎడ్లను కొనుగోలు చేసి వ్యవసాయ రైతులకు విక్రయిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రెండు ఎడ్ల ధర వచ్చేసి రూ 1 లక్ష 50 వేల నుండి రెండు లక్షల 20వేల విలువ చేసే ఎడ్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఎంతోమంది రైతులు జిల్లాలోని మారుమూల ప్రాంతాల నుంచి ఎడ్లను కొనుగోలు చేసేందుకు ఇక్కడికి వస్తున్నారని నిర్వాకుడు రఫీ వెల్లడించారు. పల్లెటూరిలో ఈ చిన్నపాటి ఎడ్ల బజార్ ఎంతో ఆహ్లాదకరంగా మారింది.

# ఆసరా పింఛన్ డబ్బుల కోసం అవ్వపై దాడి చేసిన మనుమడు

-కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు

తాండూర్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి :-



ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఆసరా పెన్షన్ డబ్బులు తనకు ఇవ్వలేదనే కోపంతో అవ్వపై ఇనుప రాడ్డుతో దాడి చేసి గాయపరిచిన ఘటన కరన్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెంగోల్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం చెంగోల్ గ్రామానికి చెందిన బైరంపల్లి నరేష్ నాన్నమ్మ అయినా వృద్ధురాలు బైరంపల్లి మానెమ్మ వద్దకు శుక్రవారం ఉదయం సమయంలో వెళ్లి ప్రభుత్వం ద్వారా వచ్చిన ఆసరా పెన్షన్ డబ్బులు తనకు ఇవ్వాలని మారం చేసాడని చెప్పారు. తనకు వచ్చిన ఆసరా పెన్షన్ డబ్బులు ఇవ్వనని తిరస్కరించిన నానమ్మ పై కోపోద్రిక్తుడైన మనవడు నరేష్ ఇంట్లో నుండి ఇనుపరాడు తీసుకొచ్చి తలపై చేతులపై శరీర భాగాలపై ఇష్టం వచ్చినట్లు దాడి చేసి గాయపరచడని ఎస్సై వివరించారు. వృద్ధురాలు మానెమ్మ తల పగిలి రక్తపు గాయమై కింద పడగా గమనించిన చుట్టుపక్కల వారు వచ్చి విడిపించి చూసె సరికి నరేష్ అక్కడినుండి పారిపోయినట్లు చెప్పారు. తన తల్లి భైరంపల్లి మానెమ్మపై సోదరుడి కుమారుడు నరేష్ తీవ్రంగా గాయపరిచారని



ప్రస్తుతం ఆసుపత్రిలో ప్రాణపయస్థితిలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులకు వృద్ధురాలి కుమారుడు బైరంపల్లి వెంకటప్ప ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అట్టి విషయాన్ని సీరియస్ గా తీసుకున్న ఎస్సై పరారీలో ఉన్న నిందితుడు నరేష్ ను అదుపులోకి తీసుకొని అటెంప్ట్ మర్డర్ కింద కేసు నమోదు చేసి తాండూర్ లోని మున్సిఫ్ కోర్టులో హాజరు పర్చగ కేసును పరిశీలించిన కోర్టు నిందితుడిని రిమాండ్ కు తరలించెందుకు ఆదేశాలు ఇచ్చినట్లు ఎస్సై వెల్లడించారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నాం

-ప్రధానోపాధ్యాయుడు జైపాల్ రెడ్డి

తాండూర్ ఫిబ్రవరి 7ప్రజా జ్యోతి:-

విద్యాశాఖ సూచించిన విధంగా విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని పాఠశాలప్రధానోపాధ్యాయుడు జైపాల్ రెడ్డి చెప్పారు. శుక్రవారం రోజు తాండూర్ మండలం చంద్రవంచ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం చేసే సమయంలో విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలనే లక్ష్యంతో ప్రణాళిక ఉంటుందన్నారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జైపాల్ రెడ్డి మాట్లాడుతుపాఠశాలలో విద్యార్థులకుచదువుతోపాటు పౌష్టికాహారాన్నిఅందించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేసే సమయంలో ఉపాధ్యాయుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉంటుందన్నారు.





# డ్రైనేజీ పనులను ప్రారంభించిన పారిశ్రామిక వేత్త ప్రసాద్ రెడ్డి



జహీరాబాద్, ఫిబ్రవరి 07( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గ మండల కేంద్ర కోహీర్ మండలంలోని చింతల్ ఘట్ గ్రామంలో ఎస్సీ కాలనీలో పారిశ్రామికవేత్త జహీరాబాద్ అసెంబ్లీ నాయకులు కె. ప్రసాద్ రెడ్డి తన సొంత డబ్బులతో 200 మీటర్ డ్రైనేజీ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మల్లన్న పాటిల్, కాంగ్రెస్ పార్టీ కోహీర్ మండల అధ్యక్షులు పి. రామలింగా రెడ్డి, మాజీ జడ్పీటీసీ జి. రాందాస్, కోహీర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు వినోద్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

# నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ లోకి మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్




జూబ్లీహిల్స్, ఫిబ్రవరి7(ప్రజాజ్యోతి) :

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ లోకి మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ లిస్టింగ్ చేయబడినట్లు మాగెల్లానిక్ క్లౌడ్ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇది సాంకేతిక రంగంలో అసాధారణమైన వృద్ధి అని, కంపెనీ అవిశ్రాంత ప్రయత్నాలను వెల్లడించే ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ వృద్ధి పథంలో ఇది కొత్త అధ్యాయంగా నిలవటంతో పాటుగా సాంకేతిక రంగంలో దాని స్థానాన్ని బలోపేతం చేసే ఒక శక్తిగా ఉంటుందని తెలిపారు. ఎన్ఎస్ఈ జాబితా చేయడం మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ కి ఒక చిరస్మరణీయ సందర్భంగా వారు తెలిపారు. ఆవిష్కరణలు శ్రేష్ఠత పట్ల మా బృందం అచంచలమైన నిబద్ధతకు ధృవీకరణ అని అన్నారు. ఈ విజయం కేవలం ఒక మైలురాయి కాదు అని,ఇది ఒక ఆధారం అని సాంకేతిక రంగంలో సాధ్యమయ్యే సరిహద్దులను అధిగమించడానికి ఇది మా ఆధిక్యతకు తోడ్పడుతుందని తెలిపారు. పరిశ్రమ ప్రమాణాలను పునర్నిర్వచించే వినూత్న పరిష్కారాలను అందిస్తూనే ఉంటామని పేర్కొన్నారు.

## కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోపినాథ్



**జూబ్లీహిల్స్,ఫిబ్రవరి 7(ప్రజాజ్యోతి) :**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకం ఆడపిల్లల తల్లిదండ్రులకు ఎంతో మేలు చేస్తుంది అని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ తెలిపారు. శుక్రవారం షేక్ పేట్ డివిజన్ జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో షేక్ పేట్ డివిజన్ షాదీముబారక్, కల్యాణలక్ష్మి ద్వారా 99 మంది లబ్దిదారులకు రూ. 99.11లక్షల విలువ గల చెక్కులను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే హైదరాబాద్ బీఆర్ఎస్ అధ్యక్షులు మాగంటి గోపినాథ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో షేక్ పేట్ మండలం రెవిన్యూఇన్స్పెక్టర్ యాదగిరి, వీఆర్వో నాగారాజ్, డివిజన్ ప్రెసిడెంట్ ప్రదీప్ కుమార్, ఎల్లేష్, లక్ష్మణ్, రాజ్ కుమార్, అక్బర్, విక్టర్ రాజు, సరస్వతి, సునీత, పార్వతి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు, దిశా నిర్దేశం చేసిన ఎంపీడీవో భాను ప్రకాష్.



**ప్రజా జ్యోతి, ప్రతినిధి బీర్కూర్, 07 ఫిబ్రవరి.**

బిర్కూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ,పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించి, ఈ సందర్భంగా ఎంపీడీవో భాను ప్రకాష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల %ూ1,ూ2,ూ%3 మరియు కొత్త అప్లికేషన్లను పరిశీలించి అర్హుల జాబితాను తయారు చేసి ఆన్లైన్ చేయించాలని అన్నారు.వేసవి కాలంలో మంచి నీటి సరఫరా లో ఇబ్బందులు రాకుండా జగ్రత్తపడాలి అని చూచించారు. జాతీయ నులి పురుగుల దినోత్సవం నిర్వహణ గురించి అవగాహన కల్పించారు. ప్రతిరోజు ఉదయము,టాక్స్ కలెక్షన్ చేసి ఆన్లైన్ చేయించాలని అన్నారు గ్రామంలో పారిశుద్ధ్యం మరియు త్రాగు నీటి సరఫరా పనితీరు కనబర్చిన పంచాయతీ కార్యదర్శి నీ సన్మానించడం జరిగింది. MLC కోడ్ ఉన్నందున ఫ్లెక్సీ,స్టికర్స్,ఫొటోస్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని పంచాయతీ కార్యదర్శులకు తెలియపరచడం జరిగింది, ఈ కార్యక్రమంలో,ఎంపీడీఓ భానుప్రకష్,ఎంపీవో,%ూజుజు% జగదీష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కొల్లూరు టుబి హెచ్ కే లో అన్ని రకాల వసతులు కల్పించాలి



**-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**-నూతన పట్టణాన్ని తలపించేలా 2 బి హెచ్ కె కాలనీ లో వసతులు**

**-కాలనీలో 7258 కుటుంబాలకు చెందిన 30 వేల జనాభా**

**సంగారెడ్డి , జనవరి 7 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

కొల్లూరు టు బి హెచ్ కె లో అన్ని రకాల వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెల్లాపూర్ మున్సిపాలిటీ, ఆర్ సి పురం మండలం పరిధిలోని కొల్లూరు టు బి హెచ్ కె కాలనీలో, కాలనీ ప్రజలు, జి హెచ్ ఎమ్ సిఅధికారులు, విద్యాశాఖ, సంక్షేమ శాఖ, విద్యుత్ శాఖ, వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో ఇప్పటివరకు 7258 కుటుంబాలకు చెందిన సుమారు 30 వేలకు పైగా జనాభా నివసిస్తున్నట్లు తెలిపారు. ఇంకో 30 వేల మంది జనాభా కాలనీకి వచ్చే అవకాశం ఉందన్నారు. కాలనీలో పట్టణాన్ని తలపించేలా అన్ని రకాల వసతులు కల్పించాలని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రము, తాగునీటి వసతి, మురుగునీటి పారుదల వ్యవస్థ,లిఫ్ట్ మరమ్మత్తులు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు,బస్సు సౌకర్యం, టెలి కమ్యూనికేషన్స్ సౌకర్యం, రేషన్ దుకాణం, పోలీస్ సెక్యూరిటీ తదితర అన్ని రకాల సౌకర్యాలు కాలనీలో ఏర్పాటు అయ్యేలా అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. కొల్లూరు ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ఈ సందర్భంగా చర్చించారు. కొల్లూరు టు బిహెచ్కె కాలనీలో మరింత ఎక్కువ మంది ప్రజలు స్థిరపడే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో గ్రామంలో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రస్తుత అవసరాలకు సరిపోవని ఈ నేపథ్యంలో గ్రామానికి మానవీయమైన మరియు సాంకేతిక మౌలిక సదుపాయాలు గురించి వచ్చిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ కాలనీలో నివసించే కుటుంబాలకు చెందిన పిల్లలకు ప్రాథమిక విద్య అనేది చాలా కీలకమైనదని, దీని ఇందుకోసం ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థుల సంఖ్యకు సరిపడా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉన్నత పాఠశాల కూడా ఏర్పాటు చేయాలని సూచించారు . కాలనీలో అంగన్వాడీ కేంద్రము, ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. కాలనీ ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాల కల్పన కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, జనాభా సంఖ్య కనుగుణంగా ఆశా కార్యకర్తలను, ఏఎన్ఎం లను సబ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. టు బిహెచ్కె కాలనీలో తాగునీటి వసతి మురుగునీటి వ్యవస్థ ఏర్పాటు కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ, మిషన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కాలనీ లోని ప్రతి నివాస గృహానికి తాగునీటి వసతి కల్పించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న తాగునీటి వసతి వ్యవస్థకు అదనంగా సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాలనీలోని వివిధ టవర్లలో లిఫ్ట్ వ్యవస్థలు మరమ్మత్తులకు చేపట్టాలన్నారు. లిఫ్ట్ లలో సమస్య తెలిసేలా ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు.పెద్ద మొత్తంలో కొల్లూరు టు బిహెచ్కె లో ప్రజలు నివసించే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లపై మురుగునీరు ప్రవహించకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ







ఏర్పాటుపై ఇంజనీర్లు దృష్టి సారించాల్సి నా అవసరం ఉందన్నారు. ఇందుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు అవసరమైన ప్రతిపాదనలు పంపిస్తే వెంటనే నిధులు మంజూరయ్యాయి చేసేలా చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కాలనీలోని ప్రజలు వివిధ ప్రాంతాల నుండి ఎక్కువగా రాకపోకలు సాగించే విధంగా అవసరమైన రూట్లో బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని రవాణాశాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. కాలనీ ప్రజలకు మెరుగైన టెలికమ్యూనికేషన్స్ సేవలు అందించేలా ప్రభుత్వ ప్రైవేటు రంగాల ద్వారా సెల్ టవర్లు ఏర్పాటు చేయడంతో పాటు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించేలా బిఎస్ఎన్ఎల్ అధికారులు చర్యలు తీసుకోవాలని. కలెక్టర్ బిఎస్ఎన్ఎల్ అధికారులకు సూచించారు. కాలనీ ప్రజలకు అందరూ నిరుపేద కుటుంబాలకు చెందిన వారిని వారికి ప్రతి నెల రేషన్ దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు సరఫరా చేసే విధంగా కుటుంబాల సంఖ్య జనాభా సంఖ్య ఆధారంగా ఎన్ని రేషన్ దుకాణాలు అవసరము ఆయన అన్ని రేషన్ దుకాణాలు ఏర్పాటయ్యాలా చూడాలని కాలనీలో నివసించే వారికే నూతన రేషన్ డీలర్ షిప్లు మంజూరు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.కాలనీవాసులకు రక్షణ కల్పించడం కోసం పోలీస్ అవుట్ పోస్టులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ అధికారులు ఏర్పాటు చేశారు రాత్రి సమయాలలో దొంగతనాలు జరగకుండా నిరంతరం పోలీస్ పెట్రోలింగ్ జరిగేలా అవసరమైన పోలీస్ సిబ్బంది నియమించాలని పోలీస్ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. కాలనీలో లో వోల్టేజ్ సమస్యలు ఎత్తకుండా అవసరమైన పవర్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ట్రాన్స్కో అధికారులకు కలెక్టర్ సూచించారు. జిహెచ్ఎంసి రెవెన్యూ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఈ ప్రజల సమస్యలను సత్వారం పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు సూచించారు. శాఖల మధ్య సంబంధాలు సజావుగా ఉండాలని అప్పుడే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయి అన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు వారి సమస్యల పరిష్కారం కోసం అవసరమైన అభివృద్ధి పనుల నిర్మాణం కోసం త్వరత గతన నిధులు మంజూర ఎలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ అధికారిణి లలిత కుమారి, సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి, జి హెచ్ ఎం సి అధికారులు, సంబంధిత అధికారులు, కాలనీ ప్రజలు ఆయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన పిఎస్సి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్ లలో నెలకొన్న పలు సమస్యలు,పెండింగ్ పనులు,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్ల లలో నెలకొన్న పలు సమస్యలకు పరిష్కారాలు పిఏసి చేపట్టే పలు అభివృద్ధి పనుల తో ,ప్రజల ఇబ్బందులను తీర్చే విదంగా చర్యలు చేపట్టే విధంగా పలు సూచనలు ఇచ్చారు.అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ,అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్షా నిర్వహించి చేపట్టవలసిన పనులలో జాప్యం నివారణకు చర్యలు చర్చించనైనది,చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు,అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ,అదేవిధంగా ప్రజల సౌకర్యార్థం ప్రథమ ప్రాధాన్యతగా పనులు చేపట్టాలని, కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని,శంకుస్థాపన చేసిన పనులలో జాప్యం నివారణకు చర్యల పై సమీక్షా సమావేశం జరపడం జరిగినది.రోడ్లు, నాలా నిర్మాణ పనులు,పార్క్ లు ఏవైతే పెండింగ్ లో ఉన్నవో వాటిని త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అదేవిధంగా టెండర్లు పూర్తయిన పనులను వెంటనే పనులు చెప్పట్టాలని పిఏసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది.యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను పిఏసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ



అదేశించడం జరిగినది. పనులలో జాప్యాన్ని సహించే ప్రసక్తే లేదని, పనులు తీసుకొని జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని ,మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలని ,శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని పిఏసి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది.ఈ సమీక్షా సమావేశం లో జిహెచ్ఎంసి అధికారులు ఎస్ఈ శంకర్ నాయక్,ఈఈ దుర్గాప్రసాద్ డిఈ ఆనంద్,డిఈ విశాలాక్షి, ఏఈ జగదీష్,ఏఈ రషీద్, ఏఈ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## భూములు కొనేటప్పుడు జరా జాగ్రత్త: ఎస్సై వెంకట్ రెడ్డి

**సిర్గాపూర్ ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి శుక్రవారం పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... మండల కేంద్రంలో, మండల పరిధిలో ఎక్కడో గుట్టల మీద ఉన్న భూమిని, పనికి రాని భూమిని, ప్రాజెక్టులో మునిగి పోయే భూములకు ఉన్న పట్టా పాస్బుక్ ద్వారా మధ్యవర్తులు (దళారులు), గ్రామ మనిషి ఒక టీంగా ఏర్పడుతారు. ఎవరైనా కొనడానికి వచ్చినప్పుడు కొనేవారితో పట్టదారుడు హాస్పిటల్ లో ఉన్నాడని అర్జంట్గా డబ్బులు అవసరం ఉందని అమ్మేస్తున్నట్టు నమ్మిస్తారు. ఆ తర్వాత రోడ్ పక్కన ఉన్న భూమిని చూపించి ఇదే భూమి అమ్మడానికి ఉందని, ఇదే సర్వేనంబర్ అని డమ్మీ సర్వేనంబార్ ను చూపించి నమ్మిస్తారు. పక్క భూమి వాళ్ళను కూడా డమ్మీ వాళ్ళను ఉంచుతారు. సర్వే కూడా చేస్తున్నట్టు నటిస్తారు. హైదరాబాద్, ఇతర జిల్లాల నుండి కొనడానికి వచ్చిన వారిని భూమి రోడ్ పక్కనే ఉంది తక్కువకు ధరకు వస్తుందని చెప్పి అంత డమ్మీ వాళ్ళతో మాట్లడిస్తారు. భూమి యజమానికి డబ్బులు అత్యంత అవసరం ఉందని తొందరగా డబ్బులు ఇస్తే రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్తారు. ఆ టైమ్ లో భూమి యజమానిని పరిచయం చెయ్యకుండా డమ్మీ వ్యక్తిని యజమానేనని పరిచయం చేసి అతనికి కొన్ని డబ్బులు ఇచ్చి పంపించేస్తారు. అది నమ్మి కొనేవాళ్ళు వాళ్ళ మాయలో పడి డబ్బులు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకొని తీరా ప్లేస్ మీదకు వెళ్ళేసరికి నిజమైన భూమి యజమాని ఆ భూమి మాది అని అసలు పట్టదారుడు వస్తాడు. అసలు కొన్న భూమి చూస్తే అది ప్రాజెక్టు బ్యాక్ వాటర్లో ఉన్న భూమి లేదా గుట్టల మీద పనికి రాని భూమి ఉంటుంది. గతంలో సిర్గాపూర్ పోలీస్ స్టేషన్లో ఇలానే జరిగిన కేసు కూడా నమోదయ్యింది. సిర్గాపూర్ మండలంలో ఎవరైనా బయటనుంచి భూమి కొనడానికి వస్తె ఫిజికల్గా ఉన్న భూమి రెవెన్యూ(తహసీల్దార్) కార్యాలయంలో రికార్డులో, మ్యాప్లో కరెక్ట్ ఉందా..? లేదా మధ్యవర్తులను కాకుండా గ్రామంలో వ్యక్తుల ద్వారా తెలుసుకోవాలి, టీ




పాన్ కూడా చెక్ చేసుకోవాలన్నారు. చుట్టూ బౌండరీల సర్వే నెంబర్లు కూడా తెలుసుకోవాలన్నారు. అన్ని తెలుసుకున్న తర్వాత రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అలాగే ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, రోజు రోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. ఆన్లైన్లో లోన్స్ ఇస్తామంటే నమ్మొద్దని సూచించారు. వీడియో ఈ కేవైసీ పూర్తి చేస్తే రుణాలు ఇస్తామంటూ మెసేజ్లు వస్తుంటాయని వాటిపట్ల జాగ్రత్త ఉండాలన్నారు. అనవసరమైన యాప్లను డౌన్లోడ్ చేసి సైబర్ నేరగాళ్ల బారిన పడొద్దని ఎస్సై వెంకట్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మంద కృష్ణ మాదిగ ను కలిసిన పరిగి బహుజన నాయకులు

**పరిగి, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):**

ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు ఏబిసిడి వర్గీకరణ విజయ రథ సారధి మంద కృష్ణ మాదిగ ను పరిగి బహుజన నాయకులు హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించారు. మంద కృష్ణ మాదిగ ను కలిసిన పరిగి బహుజన నాయకులలో పరిగి మాజీ ఏయంసి చైర్మన్ సురేందర్ కుమార్, లక్నాపూర్ శ్రీనివాస్, వినోద్, గట్టు పల్లి నర్సింలు తదితరులు వున్నారు.



## మోత్కూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**దోమ ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి) :**

మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ప్రధాన రహదారి అయిన పండగల సాయన్న, వివేకనంద చౌరస్తా నుండి పంచాయితీ ఆఫీస్ వరకు సీసీ రోడ్డు వేయుటకు పనులు ప్రారంభించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు.చాన్నాళ్ళ నుండి రోడ్డు ఇరుకు ఉండి వాహన దారులు,గ్రామస్తులు ఎంతో ఇబ్బంది పడ్డారని,ఎట్టకేలకు రోడ్డు వెడల్పు కానుండడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే ఆనంద్ కాంగ్రెస్ నాయకులు గోపాల్,రాఘవేందర్ రెడ్డి,చంద్రకాంత్,ఎర్ర రాములు,రాఘవేందర్,గుండుమల్ల మొగులయ్య,సంపల్లి చెన్నయ్య,గురప్ప,గద్దలి వెంకటయ్య,రాంచంద్రయ్య,లక్ష్మణ్,గట్టు అంజిలయ్య,సారంగి,దోమ నర్సింలు,చందు గౌడ్,అంజి,క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శివ స్వాముల మహా పడి పూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 7(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామంలో సంగమేశ్వరం సేవా సమితి వారు ఏర్పాటు చేసిన శివ పడి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ మహా పూజ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ రామరాజు, నాయకులు నల్తూరి కృష్ణ, భీమ్ సింగ్, యువ నాయకులు విష్ణు యాదవ్, హాజీ, గణేష్, మరియు స్థానిక నాయకులు, శివ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

**ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులోని ఉదయ్ ఓమిని హాస్పిటల్ లో చికిత్స పొంది నిన్న డిశ్చార్జి అయిన మోమిన్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ అన్న**



మోమిన్పేట్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)

వారి సొంత గ్రామం మేకవనం పల్లి లోని వారి నివాసంలో పరామర్శించిన తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్దలు చిన్నలు పెద్ద ఎత్తున ఆయన ఇంటి ఇంటికి వచ్చి గ్రామస్తులు దేవుని కృప నీ యెడల నిండుగా ఉన్నది కాబట్టి దేవుడు మళ్లీ నిలబెట్టాడు నిలబెట్టడాన్ని ఆ దేవునికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము తొందరగా కోలుకోనీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీర్చాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు ఆయన దృష్టి తీసుకోవడం జరిగింది మీ ఆశీర్వాదాలు తోటి నేను బతికానాన్ని ఆయన ఎంతో బాధతో ఆవేదన వ్యక్తం చేశారు

## సీఎం సహాయనిదితో పేదలకు మెరుగైన వైద్యం

**-రూ 2లక్షల 50వేల ఎల్ఓసీని అందించిన ఎమ్మెల్యే**



తాండూర్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి :-

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ 10 లక్షల ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజు తాండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా విడుదలైన చెక్కులను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది పేద కుటుంబాలకు చెందిన వారు అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించామని చెప్పారు. తాండూరు మండలం కోటబాస్పల్లి గ్రామానికి చెందిన కే. తిమ్మన్న కుటుంబ సభ్యులకు రూ. 2లక్షల 50 వేల ఎల్ఓసీ అందించామని చెప్పారు. అలాగే పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామానికి చెందిన పి. రాజరత్నం కు రూ 50 వేల ఎల్ఓసీ మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు చెక్కును అందించడం జరిగిందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉత్తమ్ చంద్, కోటబాస్పల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు రాజశేఖర్ రెడ్డి, కిరణ్ తదితరులు ఉన్నారు.

# చట్టానికి విరుద్ధమైతే జైలుకే

**-తాండూర్ పట్టణ సీఐ సంతోష్ కుమార్**

తాండూర్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి :-

మద్యం మత్తులో వాహనాలు నడిపిన ఇద్దరూ వ్యక్తులను జైలు కు తరలించినట్లు తాండూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టిన వాహనాల తనిఖీలో మద్యం సేవించి వాహనాలు నడుపు తున్నట్లు గుర్తించడంతో కేసు నమోదు చేశామని చెప్పారు. శుక్రవారం రోజు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఉమ హారతి, ఐఏఎస్ కేసును పరిశీలించిన అనంతరం మంగలి రాములు తండ్రి శానప్ప , లారి డ్రైవర్ కు ఐదు(5) రోజులు జైలు శిక్ష రూ 1000 జరిమాన విధించగా చెంగోల్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ నర్సింలుకు రెండు రోజుల జైలు శిక్ష రూ 1000 జరిమానా విధించారని చెప్పారు. అలాగే మరో 11 మందికి ఒక్కొక్కరికి రూ 1000 రూపాయల జరిమానా విధించారన్నారు.గత వారంలో 18 ఏండ్ల లోపు వయసు వారు 8 మంది మైనార్లు ద్విచక్ర వాహనం నడుపు తున్నట్లు గుర్తించామని చెప్పారు. పట్టు బడిన మైనర్లతో పాటు వాహన యజమానులకు ఒక్కొక్కరికి రూ 2500 రూపాయల జరిమానా విధించడం జరిగిందని చెప్పారు. ఎంతటి వారైనా సరే చట్టానికి



విరుద్ధమైతే ట్రాఫిక్ నియమ నిబంధనల ప్రకారం చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ హెచ్చరించారు.

# వైభవంగా గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన

**- పామేన గ్రామంలో మైసమ్మ, దుర్గమ్మ, సరోజినమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిజెపి నేత రత్నం**

చేవెళ్ల ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండల పరిధిలోని పామెన గ్రామంలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గ్రామ పెద్దలు నాయకుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ప్రతిష్టాపన కార్యక్రమానికి మండల ఉపాధ్యక్షులు కృష్ణమోహన్ ఆహ్వానం మేరకు బిజెపి నేత మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం హాజరయ్యారు. గ్రామంలో ప్రతిష్టించిన మైసమ్మ, దుర్గమ్మ, సరోజినమ్మ గ్రామ దేవతలకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... భారతదేశంలో ప్రతి పల్లెలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన అనాదిగా వస్తున్న ఆనవాయితీ అన్నారు. గ్రామంలోని పశు పక్షాదులు గ్రామస్తులపై దేవతల అనుగ్రహం ప్రతిక్షణం ఉండాలని ప్రార్థించానన్నారు. ఈ దేశ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమని హిందూ బంధువులు తమ ఆచార సంప్రదాయాలను గౌరవించుకోవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం కృష్ణమోహన్ మాట్లాడుతూ.... పార్టీలకు అతీతంగా జరుపుకునే గ్రామ పండుగ అన్నారు. గ్రామదేవతల కరుణకటాక్షాలకు గ్రామస్తులు పాత్రులు



కావాలని కోరానన్నారు. దేవతలు ప్రజలను సల్లగా చూడాలని కోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ నగర్ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ మల్లారి వైభవ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కృష్ణ గౌడ్, వెంకట్రాంరెడ్డి, ఓ బి సి అధ్యక్షుడు కుమార్ గౌడ్, బర్ల కృష్ణ, పెద్దల కృష్ణ, శామ్ రెడ్డి, రాములు, నర్సింలు, నరేందర్ రెడ్డి, మల్లారెడ్డి, రమేష్, విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ దవల్ గారి గోపాల్ రెడ్డి, సత్తయ్య రాజేందర్ రెడ్డి, మల్లారెడ్డి, రవికుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తా

**-బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య**



సిద్దిపేట ప్రజాజ్యోతి :

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని, బీజేపీ కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య అన్నారు. గురువారం సాయంత్రం సిద్దిపేట పట్టణంలోని మున్నూరు కాపు సంఘంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉపాధ్యాయుల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని అన్నారు. ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న వివిధ రకాల ప్రభుత్వ పాఠశాలలో పాఠశాలను బట్టి సమస్యలు ఉన్నాయని, నూతన పెన్షన్ విధానం తీసుకొచ్చి ఉపాధ్యాయులకు అన్యాయం చేశారని, సమస్యలను పరిష్కరించే మంచి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. బిజెపి, తపస్ బలపరిచిన అభ్యర్థి అయినా తనను గెలిపించాలని, ప్రతి జిల్లాలో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని అన్నారు. బిసి ఉపాధ్యాయ సంఘాలు, మోడల్ స్కూల్స్ సంఘం తనకు పూర్తి మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు. పట్టభద్రుల బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి సతీమణి గోదావరి మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి బలపరిచిన మూడు ఎమ్మెల్సీల అభ్యర్థులు గెలుస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కేంద్ర మంత్రి బండి సంజయ్, బిజెపి నాయకులు గతంలోనే అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. పట్టబద్రుల ఎమ్మెల్సీకి పోటీ చేస్తున్న అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు, ప్రతినిధులు శ్రీనాకర్ రెడ్డి, ప్రభాకర్, తిరుపతి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# సహచర్యానికి నిలువెత్తు నిదర్శనం రమాబాయి

**-డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**

**రాయపోల్ ఫిబ్రవరి 7 ప్రజాజ్యోతి**

మాతా రమాబాయి బాబాసాహేబ్ డా. అంబేద్కర్ భార్యగా కేవలం కొందరికే తెలుసు కాని ఒక మహోన్నత వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దిన మహోపాధ్యాయురాలు. చదువుకోక పోయిన విద్య యొక్క విలువను ఔపాసన చేసిన మహిళ మాత రమాబాయి 127 వ జయంతిని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అద్వర్యంలో శుక్రవారం గజ్వేల్ ఎస్టీ హస్టల్ విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ మాత రమాబాయి ఏప్రిల్ 4, 1906 లో డా.అంబేద్కర్ తో వివాహం చేసుకొని 9 ఏళ్ళ వయస్సు నుండే ఈ దేశ తలరాతను మార్చే మహనుబావుడికి చేరవయరన్నారు.ఆమెను డా. అంబేద్కర్ ను గౌరవంగా సాహెబ్ అని, అతడు ఆమెను ఆప్యాయంగా రాముఅని పిలిచేవాడన్నారు. ఆమెకు 5 గురు సంతానం. యశ్వంత్, గంగాధర్,ఇందు( కూతురు), రాజరత్న. యశ్వంత్ 1977 వరకూ జీవించి ఉండగా మిగిలిన ముగ్గురూ చిన్న వయసులోనే చనిపోవడానికి ప్రధాన కారణం- పేదరికం, ఆకలి, అనారోగ్యమన్నారు. డా. అంబేద్కర్ ఉన్నత విద్యను అభ్యసించి భారత్ తిరిగి వచ్చిన తరువాతే వారి ఆర్థిక పరిస్థితి కుదుటపడిందన్నారు. ఆమె అనారోగ్యంతో సతమతమౌతున్నా డా.అంబేద్కర్ దాదాపు 10 సం. ఆమెను చూసే తీరిక లేనంత పని, అంతా తన అణగారిన ప్రజల కోసం. వారిని మేల్కొలపడం కోసం. దేశం కోసం .. ఆమెను నిర్లక్ష్యం చేయకతప్పలేదన్నారు.చనిపోయే ముందు సుమారు 6 నెలలు ఆమె మంచం మీదే గడిపి చనిపోయిన ముందు రోజు రాత్రి డా. అంబేద్కర్ ప్రక్కనే ఉండి ఓదార్చే ప్రయత్నం చేసిన ఫలితం దక్కలేదన్నారు. బిడ్డలను అర్ధాకలితో ఉంచుతూ ,ఆమె ఆకలి పడుతున్న రాత్రులు లెక్కలేనన్ని ఉన్నాయి. బిడ్డలు ఒక్కొక్కరూ అనారోగ్యంతో, పౌష్టికాహారం లోపంతో ప్రాణాలు కోల్పోతున్నా ఆమె మొక్కవోని దీక్షతో ఆమెను ఆమె ఓదార్చుకుంటూ, బాబాసాహెబ్ ను ఓదారుస్తూ అతడి ఉన్నత విద్యకు , సామాజిక ఉద్యమాలకు, రాజకీయ ఉద్యమానికి అందించిన సహకారం



అనన్య సామాన్యం. అప్పుడప్పుడు ఆమె కష్టపడి సంపాదించిన సొమ్మును డా. అంబేద్కర్ కు పంపుతూ అతడి ఆశయ సాధనకు ఆటంకం రాకుండా చూసుకోవడం లోనే ఆమె త్యాగం ఉందన్నారు. సాహచర్యానికి నిలు నెత్తి నిదర్శనం రమాబాయి. కలిసి ఉండ లేకపోయినా కలిసి కట్టుగా దేశాన్ని ముందుకు నడిపించిడంలో ఇద్దరిదీ ఒకే రకమైన పాత్ర. అతడి వెనుక ఉన్న ఏకైక అండ ఆమె. డా. అంబేద్కర్ ఏమి సాధించాలని పట్టుదలతో అన్ని త్యాగాలు చేసారో, అన్ని త్యాగాలకూ ఆమె సమిధి గా ఆహుతి అయింది, అతడి త్యాగ ఫలితాలకు సహకరించింది. పేడ పిడకలను చేసి అమ్మి పిల్లలను సాకింది , వంట కూడా పిడకలతోనే చేసేదన్నారు. డా. అంబేద్కర్ 1940లో (1935లో రమాబాయి చనిపోయారు)రాసిన థాట్స్ ఆన్ పాకిస్తాన్ మాతా రమాబాయికి అంకితమిచ్చి ఆమె పట్ల తన ప్రేమను చాటుకున్నాడు. సహృదయరాలని, పరిపక్వత కలిగిన మహోన్నతరాలని, స్వచ్ఛమైన మనస్కురాలని ఆమెను ప్రస్తావించాడు. ఆమె ప్రతీ త్యాగం బాబాసాహెబ్ ద్వారా దేశానికి అంకితమైనది. భారత్ దేశం మదర్ ఇండియా గా కలకాలం గుర్తుండిపోయే వ్యక్తిత్వం మన అమ్మ రమాబాయిదన్నారు. ఈ కార్యక్రమంలో హస్టల్ వార్డన్ పాల్గొన్నారు.

# అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని మండల కాంగ్రెస్ నాయకులు సుభాష్ ఏ రాజ్ పాషా పేర్కొన్నారు



**మోమిన్పేట్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి )**

మండల పరిధిలోని ఆయా గ్రామాలకు నిధులు విడుదల అయ్యాయని వారు తెలిపారు శుక్రవారం మోమిన్ పేట మండల కేంద్రంలో నిధులు 15 లక్షల తో డ౦గే గల్లి నుండి కృష్ణ కాలనీ వరకు సిసి రోడ్ల నిర్మాణ పనులను వారు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చొరవతో మండలానికి అభివృద్ధి కొరకు నిధులు విడుదల అయ్యాయని ఈ నిధులను కాలనీ ల అభివృద్ధికి వినియోగించాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు చేస్తుందన్నారు రేషన్ కార్డు లేని వారు నిరంతరంగా దరఖాస్తు చేసుకోవచ్చని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ షానోవాచ్ ఎస్సీ సెల్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ శ్యామ్ రాములు కాలనీవాసులు ఫరీద్ ఫజల్ తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య పాలనలో కుల వివక్ష కొనసాగడం అమానుషం

**-రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**తొగుట ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి ):**

78 ఏళ్ళ స్వాతంత్ర్య పాలనలో కుల వివక్ష కొనసాగడం అమానుషమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సతీమణి అమ్మ రమాబాయి 127వ జయంతిని సిద్దిపేట ఉపాధ్యాయ భవన్ లో సామాజిక, ప్రజా సంఘాల అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రమాబాయి చిత్ర పటానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్ళవుతున్న నేటికి దేశంలో కుల దురంహకార హత్యలు జరగడం క్షమించరానిదన్నారు. నగరంలో దళితులకు ఇంటి అద్దె ఇవ్వకుండా ఇప్పటికీ కుల వివక్ష పాటిస్తున్నారన్నారు. అంబేద్కర్ రమాబాయి లు కొవ్వొత్తిలాగ కరిగిపోయి కోట్లాది మంది జీవితాలలో వెలుగులు నింపారన్నారు. తన పిల్లలు అనారోగ్యాలకు గురై మరణిస్తున్న కూడా తల్లి రమాబాయి అంబేద్కర్ చదువులకు డబ్బులు ఇచ్చి అంబేద్కర్ ను మహోన్నతంగా నిలబెట్టిన మహాత్యాగి రమాబాయి అని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ కొనియాడారు. ఈ



కార్యక్రమంలో ఉపాధ్యాయ నేత ఆస లక్ష్మణ్, డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్, కవి గాయకులు భీమ సేన, సామాజిక వేత్త పొచబోయిన శ్రీహరి యాదవ్, పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్, మాలమహనాడు నాయకులు పోతుల మోహన్, ఆస బాబు, హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటి పిహెచ్డి స్కాలర్ డాక్టర్ నర్సింలు, జర్నలిస్టు పోతరాజు శంకర్,రాజయ్య,ఎల్లయ్య, రాజు, రాధాకృష్ణ ,రాము తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి**



**రాయపోల్ ఫిబ్రవరి 7 ప్రజాజ్యోతి:**

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు గారి కిష్టారెడ్డి అన్నారు.మండల కేంద్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రతి కాలనీలో సిసి రోడ్డు దాదాపు రూ. 80 లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనులు చేయించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డికి గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున రాయపోల్ అభివృద్ధికి సహకరించిన ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక అసెంబ్లీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాగన్న గారి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

**మర్కూక్ ఫిబ్రవరి 07(ప్రజాజ్యోతి )**

పాములపర్తి గ్రామా నివాసి అయినా చెక్కలి నర్సింలు కూతురు వివాహం వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి. పాల్గొన్నవారు మర్కూక్ మండల్ అధ్యక్షుడు కనకయ్య గౌడ్ శివారెడ్డి మోహన్ చెక్కలి చంద్రం తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్న నోరు జాగ్రత్త

-మరోసారి రెడ్డిల జోలికి వస్తే ఖబర్దార్

-ఇమాంబాద్ లో శవయాత్ర దిష్టిబొమ్మ దగ్ధం

సిద్దిపేట ప్రజాజ్యోతి :

ఇటీవల తీన్మార్ మల్లన్న రెడ్డిలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై పట్టణంలోని 15 వ వార్డు ఇమాంబాద్ రెడ్డి సంఘం మండిపడింది. శుక్రవారం నాడు రెడ్డి సంఘం నుండి సిద్దిపేట సిరిసిల్ల రోడ్డు వరకు శవయాత్ర నిర్వహించి దోష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ అందరితో కలివిడిగా ఉండే రెడ్డి లను తీన్మార్ మల్లన్న తన స్వార్థం కోసం ఇష్టారీతిన మాట్లాడడం సరికాదన్నారు. బడుగు బలహీన వర్గాల ఐక్యతను ఏనాడు రెడ్డిలు అడ్డుకోలేరని, ఆ మాటకొస్తే రెడ్డిలే అందరితో కలివిడిగా ఉంటూ కలుపుకుపోయే మనస్తత్వం కలిగిన వారన్నారు. తన స్వార్థ రాజకీయ, మరేదో ప్రయోజనాల కోసం తీన్మార్ మల్లన్న మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా కొనసాగుతూ రెడ్డిల పట్ల హేళనగా మాట్లాడడం అత్యంత శోచనీయమన్నారు.వెంటనే రేవంత్ రెడ్డి సర్కార్ స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో విస్తృత పోరాటాలకు సిద్ధం కావాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు పప్పుల కరుణాకర్ రెడ్డి, ప్రతినిధులు పాతూరి శ్రీనివాస్ రెడ్డి, నాయని నరసింహారెడ్డి, కృష్ణ పల్లి నరసింహారెడ్డి, సుద్దాల సుదర్శన్ రెడ్డి, కాశిరెడ్డి నాగరాజు రెడ్డి, పప్పుల రాజిరెడ్డి, గూడ దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## నిరుద్యోగులకు అండగా నిలుస్తా

-పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి దేవునూరి రవీందర్



సిద్దిపేట ప్రజాజ్యోతి :

నిరుద్యోగులకు అండగా నిలుస్తూ, వారి పక్షాన ప్రభుత్వంతో పోరాడుతానని ఉమ్మడి కరీంనగర్ ,ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి దేవుని రవీందర్ అన్నారు. ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ నిజాంబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణలో దేవునూరి రవీందర్ మాట్లాడుతూ ఉచితంగా తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఉచితంగా న్యాయ సేవలు అందించానన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల పక్షాన పోరాడుతూ , నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు సృష్టించడమే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రభుత్వంతో పోరాడి ఫ్యాక్టరీలు, ఇతర సంస్థలలో ఏర్పాటు చేసే విధానం కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ నిరుద్యోగ భృతిని కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు చదువుకొని అవకాశం కల్పించే విధానం పోరాడుతానన్నారు. పోటీ పరీక్షల్లో నిరుద్యోగులకు ఉచితంగా దరఖాస్తు చేసుకునే విధానం పోరాడుతానన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేసే విధంగా మండలిలో తన గొంతును వినిపిస్తానన్నారు. పట్టబద్రులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పత్తి ప్రకాష్, ఎగుపతి, బాలరాజు, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తొగుట సిఐ షేక్ లతీఫ్

రాయపోల్ ఫిబ్రవరి 7 ప్రజాజ్యోతి:

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలందరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తొగుట సిఐ షేక్ లతీఫ్ అన్నారు. గురువారం రాత్రి దౌల్తాబాద్ మండలం మల్లేశం పల్లి గ్రామంలో పోలీస్ కనువిప్పు ద్వారా ప్రజలకు మూఢనమ్మకాలు, చట్టాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మద్యపానం, డ్రగ్స్ గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూలు, కాలేజీకి వెళ్లే యువకులపై తల్లిదండ్రులు తరచుగా పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనాన్ని డ్రైవ్ చేయాలి, చాలా రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం వల్లే జరుగుతున్నాయి. ఒక రోడ్డు ప్రమాదం ఒక కుటుంబాన్ని ఆర్థికంగా మానసికంగా కృంగదీస్తుంది రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం చాలా ముఖ్యమన్నారు.అవసరం మేరకే సెల్ ఫోన్ వాడాలి, గూగుల్ పే, ఫోన్ పే చేసేటప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఇంట్లో ఉన్న యువకులు, పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలి, ఎక్కడికి వెళ్తున్నారు? ఏం చేస్తున్నారు?ఎలాంటి స్నేహితులతో తిరుగుతున్నారు గమనిస్తూ ఉండాలన్నారు.మూఢనమ్మకాలు,రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్ధాలు, మంత్రాలు తంత్రాలు మూఢనమ్మకాలు సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం చేత అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్, పోలీస్ కళాకారులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు రవి, రవీందర్, ఎల్లయ్య, తిరుమలయ్య, బాబాయి, క్రాంతి కుమార్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తప్పుడు వార్త రాసిన వారిపై చర్యలు తీసుకోవాలి

జగదేవపూర్: ఫిబ్రవరి07(ప్రజాజ్యోతి)



భూమిని చదును చేసుకుంటే దేవాలయ భూమిలో మట్టి దందా అంటూ వార్త రాసిన విలేఖరిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామానికి దళిత రైతులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దళిత రైతులు నర్సింలు, యాదగిరి, ఎల్లయ్య మాట్లాడుతూ గత కొన్నేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం గ్రామంలో కొంతమంది దళితులకు భూమి ఇచ్చిందన్నారు. భూమిలో పెద్ద పెద్ద రాళ్లు ఉండడం వల్ల సాగుకు యోగ్యం లేకుండా పోయిందని, రాళ్లు తీసి సాగు చేసుకుందామని గ్రామానికి చెందిన కుమార్ జేసిబితో రాళ్లు తీయడం జరుగుతుందన్నారు. జగదేవపూర్ మండలానికి చెందిన ఓ పేపర్ రిపోర్టర్ జేసిబి నిర్వాహకుడికి ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేశారని వాపోయారు. డబ్బులు ఇవ్వకపోవడం వల్ల సదరు రిపోర్టర్ అసైన్డ్ భూమిలో అక్రమంగా మట్టి నడుస్తుందని రాయడంతో పాటు వెంకటేశ్వర దేవాలయ భూమిలో మట్టి దందా అంటూ తప్పుడు వార్తలు రాశారని ఆరోపించారు. సదరు రిపోర్టర్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## కెనాల్ ద్వారా నీటిని వెంటనే విడుదల చేయాలి

-బీజేపీ యువ నాయకుడు శ్రీరామ్ కనకరాజు

మార్కుక్ ఫిబ్రవరి 07(ప్రజాజ్యోతి )

కొండపోచమ్మ రిజర్వాయర్ నుండి సంగారెడ్డి వెళ్లే కెనాల్ కు నీటిని వెంటనే విడుదల చేయాలని సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ధర్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బిజెపి యువ నాయకుడు శ్రీరామ్ కనకరాజు అన్నారు శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ధర్మారెడ్డి పల్లి గ్రామంలో కెనాల్ వద్ద రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేసిన బిజెపి గ్రామ శాఖ బూత్ అధ్యక్షుడు శ్రీరామ్ కనకరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాం లో కొండ పోచమ్మ జలాశయం నుండి కెనాల్ ద్వారా చెరువులు, కుంటలు నింపడం వల్ల భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగి, పంటలు బాగా పండాయని. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కెనాల్ ద్వారా నీరు విడుదల చేయక పోవడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి రైతులకు నష్టం వాటిల్లుతుందని, రైతు బాగుంటే దేశం బాగుంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం కొండ పోచమ్మ జలాశయం నుండి సంగారెడ్డి వెళ్లే కెనాల్ కు వాటర్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలలో పోచయ్య, రమేష్, కిష్టయ్య,కళ్యాణ్,రైతులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# సర్వే కోసం వెళ్లిన రెవెన్యూ అధికారులను అడ్డగించిన రైతులు



**-కొడంగల్ లో మళ్ళీ ఉద్రిక్తత మళ్ళీ రగిలిన లగచర్ల ప్లకార్డులతో నిరసన**

కొడంగల్ ఫిబ్రవరి 07 ప్రజా జ్యోతి న్యూస్:

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం లగచర్ల లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అధికారులు భూసర్వే కోసం రోటిబండ తండా కు వచ్చిన సందర్భంగా తండా వాసులు పెద్దసంఖ్యలో వచ్చి చేతిలో ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలియజేస్తూ అధికారులను అడ్డుకున్నారు,ఇటీవలే ఫార్మ సిటీ భూసేకరణ సర్వే కోసం వెళ్లిన కలెక్టర్, అధికారుల పై దాడి జరిగిన విషయం తెలిసిందే,అదే కేసులో BRS మాజీ MLA నరేందర్ రెడ్డి సహా పలువురు రైతులు అరెస్టు అయ్యి బెయిల్ పై బయటకు వచ్చారు,ఈ క్రమంలో ప్రభుత్వం ఫార్మ



సిటీ ని రద్దు చేసి ఇండస్ట్రియల్ కారిడార్ కోసం మరో జీఓ ఇచ్చింది,ఈ క్రమంలో దుద్యాల మండల ఎంఆర్ఓ మరియు రెవెన్యూ అధికారులు సర్వే కోసం రొటి బండ తండా లోకి రాగానే ప్రజలు అడ్డుకున్నారు, ఈ క్రమంలో అక్కడికి 200 మంది పోలీసు మోహరించి రొటి బండ తండా మరియు లాగచర్ల ప్రజలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు,అయిన తండా వసూలు వినకుండా వారి నిరసనను తీయజేస్తున్నారు,విషయం తెలుసుకున్న చుట్టుపక్కల పోలేపల్లి,పులిచెర్ల,దుద్యాల గ్రామాల ప్రజలు అక్కడికి చెరుకివటంతో ఉద్రిక్తత నెలకొంది.అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రజల నిరసన ఇంకా కొనసాగుతుంది

# అంతారంలో తొలి కవయిత్రిక మొల్లమాంబ విగ్రహ ఆవిష్కరణ

**-ఏర్పాట్లు పూర్తి చేసిన చేసిన కుమ్మర సంఘం ప్రతినిధులు**

తాండూర్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి :-

భారత దేశంలోనే మొట్టమొదటి కవయిత్రి మొల్లమాంబ విగ్రహ ఆవిష్కరణకు అని ఏర్పాట్లు పూర్తి చేశామని తాండూరు నియోజకవర్గ కుమ్మరి సంఘం అధ్యక్షుడు కుమ్మర పాండు ఒక ప్రకటనలో వెల్లడించారు. మట్టిలో మాణిక్యంలా వికసించిన కవయిత్రిగా ఆతుకూరి మొల్లమాంబ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శనివారం రోజు ఉదయం నిర్వహిస్తున్నామని చెప్పారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షుడు నడికుడ జయంత్ రావు పలువురు సంఘ పెద్దలు రానున్నట్లు చెప్పారు. విగ్రహ ఏర్పాటుకు సహకరించిన సంఘ పెద్దలతో పాటు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి మల్కాజ్ గిరి దయానంద్, గౌరవాధ్యక్షుడు బండారు బిక్షపతి, ఆమంచి రాజలింగం, కుమ్మర లక్ష్మీనారాయణ, నిమ్మలూరి శ్రీనివాస్, ఎగిరిశెట్టి వీరయ్య, జిల్లా అధ్యక్షుడు కుమ్మరి



మారుతి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కుమ్మరి నారాయణ, మహేందర్, కుమ్మరి విశ్వనాథ్ లు హాజరవుతున్నట్లు తాండూరు నియోజకవర్గ అధ్యక్షుడు కుమ్మర పాండు, ప్రధాన కార్యదర్శి కుమ్మర అనంతయ్యలు తెలిపారు.ఇట్టి విగ్రహావిష్కరణను కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజప్తి చేశారు.

# ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

**-19 సర్వే నంబర్ భూ బాధితులు**

**-భూములకు సంబంధం లేని వ్యక్తులకు నష్టపరిహారం పై పోరు**

**-తమకు న్యాయం జరగడానికి సహకరించాల్సిందిగా మాజీ ఐపీఎస్ బిఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్ కుమార్ కు మెమోరాండం సమర్పణ**

కొడంగల్ ఫిబ్రవరి 07 ప్రజా జ్యోతి న్యూస్ :

మాజీ %ుూా% డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ను మరియు ప్రముఖ జర్నలిస్ట్ శంకర్ గౌడ్ను కలిసి వినతి పత్రం ఇచ్చి తమ గోడును వినిపించిన కొడంగల్ మండలం, అప్పయ్యపల్లి 19 సర్వే నంబర్ రైతులులి వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం అప్పాయిపల్లి గ్రామ శివారులోని 19 సర్వే నంబర్లో రాష్ట్ర ప్రభుత్వం కొడంగల్ అభివృద్ధి పేరుతో మెడికల్, వెటర్నరీ కళాశాల నిర్మాణానికి భూసేకరణ చేసి మెడికల్ కళాశాల నిర్మాణానికి భూమి ఇచ్చిన రైతులకు ఎకరాకు 10 లక్షలు ఎకరాకు 125 గజాల ప్లాటు,1 కుటుంబానికి ఒకరికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు, రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని ప్రభుత్వం రైతులకు హామీ ఇవ్వడంతో స్వచ్ఛందంగా భూమి ఇచ్చిన రైతులకు నష్టపరిహారంగా సరిగ్గా ఇవ్వనందుకు నిరసనగా అనేకసార్లు సర్వేలను అడ్డుకోవడం జరిగింది. అయినా కూడా గత 3,4 నెలల నుండి మాకు ఇస్తామన్న నష్టపరిహారం ఇవ్వకుండా కాలయాపన చేస్తూ మా భూములను గుంజుకోవడానికి ప్రయత్నం చేస్తున్నది. కాబట్టి మాకు



సరైన న్యాయం చేసే విధంగా సహాయం చేయాలని మాజీ ఐపీఎస్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి వినతి పత్రం అందించి మాగోడును తెలియజేయడం జరిగింది. అదేవిధంగా అసలైన రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా రికార్డులో (పట్టా) లేని వేరే వాళ్లకు డబ్బులు ఇవ్వడం జరిగిందని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 19 సర్వే నంబర్ రైతులు ఎరన్ పల్లి శ్రీనివాస్ ,అగ్గనురు మల్లప్ప, అమృతప్ప, పిల్లికండ్ల ఆశమ్మ, దుబ్బ బసప్ప, తెలుగు వెంకటమ్మ, తెలుగు నరసింహులు,వడ్డే బసప్పా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేత



జగదేవపూర్: ఫిబ్రవరి07(ప్రజాజ్యోతి)

జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని 25జనవరి 2025 నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల జగదేవపూర్ లో "ఓటు హక్కు వినియోగము - అందులో విద్యార్థుల యొక్క పాత్ర" అనే అంశంపై మండల రెవెన్యూ ఆఫీసర్ జగదేవపూర్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని ధర్మారం గ్రామానికి చెందిన జుర్రు స్పందన ప్రథమ బహుమతి గెలుచుకోవడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ బానోతు రాజన్న విద్యార్థికి ప్రశంసా పత్రం అందించి అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

# రామకోటి సంస్థ ఆధ్వర్యంలో రామ,శివ లిఖిత యజ్ఞం

రాయపోల్ ప్రజాజ్యోతి :

లోకశాంతి కొరకు గ్రామ, గ్రామాన నిర్వహిస్తున్న రామ,శివ లిఖిత మహాయజ్ఞం శుక్రవారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో కృష్ణాలయంలోని రామాలయం వద్ద 2గంటల పాటు



రామనామ స్మరణ మధ్య రామ,శివ నామాలను లిఖించారు. అనంతరం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు గారికి దేవాలయంలోనే అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ శృంగేరి పీఠం వారికి రామకోటి సంస్థ ద్వారా కోట్లాది లిఖిత సంఖ్యను త్వరలో అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు యెలగందుల రాంచంద్రం, కోశాధికారి దూబకుంట మైత్రాములు, సెక్రెటరీ ఉప్పల వెంకటేశం, అత్తెల్లి లక్ష్మయ్య, అంతునూరి శివకుమార్, దార రాంచంద్రం, బండి శ్రీను, చకిలం చిరంజీవి, ఉప్పల మధు తదితరులు పాల్గొన్నారు.

# నవ వధువుకు పుస్తెమెట్టెలు అందజేసిన

**-బిసి సెల్ అధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్**



మర్కూక్ ఫిబ్రవరి 07(ప్రజాజ్యోతి )

సిద్దిపేట జిల్లా మార్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన చెక్కల పెంటమ్మ నర్సింలు గారి కూతురు మమత వివాహానికి పుస్తెమెట్టెలు అందజేసిన మేకల కనకయ్య ముదిరాజ్ వారితో పాటు చెక్కల మల్లేశం చెక్కల కరుణాకర్ కొట్టాల మహేష్ తదితరులు వున్నారు.

# పంచదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే యాదయ్య





**చేవెళ్ల ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మున్సిపాలిటీ బుల్కాపూర్ గ్రామ వాసి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గన్మెన్ ముత్తంగి శ్రీనివాస్ ఇటీవలే ప్రమాదవశాత్తు మరణించారు. శుక్రవారం బుల్కాపూర్ గ్రామంలో జరిగిన పంచ దినకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని శ్రీనివాస్ చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులర్పించారు. శ్రీనివాస్ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని వాడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి పిఎసిఎస్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం అందించడంలో ముందుంటాను

**- మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్**

**- మృతుని కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సాయం**



**యాచారం, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):**

ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడంలో తాను ఎప్పుడూ ముందుంటానని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నారు. మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో ముమ్మడి శ్రీనివాస్ చారి అనారోగ్యంతో ఉంటూ మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న శ్రీనివాస్ శుక్రవారం మృతుని కుటుంబాన్ని సందర్శించి పరామర్శించి ఓదార్చారు. అనంతరం కుటుంబానికి ఆదరణగా ఉండేలా రూ.5 వేల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ తరఫున కుటుంబాన్ని ఆదుకోవడంలో మరింత సహకారం అందజేయనున్నట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆపదలోనున్న పేద కుటుంబాలను ఆదుకోవడంలో ఆపన్న హస్తము అందించి అండగా నిలుస్తానని చెప్పారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కాలనీవాసులు ఉన్నారు.

# బాగా చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలి





**- సెర్ఫ్ సీఈఒ దివ్యాదేవరాజన్**

**- వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి):**

విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సిఇఓ సెర్ఫ్ దివ్యా దేవరాజన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం వికారాబాద్ జిల్లా కొత్తగడి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సీ యల్ స్కూల్, కళాశాల (బాలికల) ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులతో కలిసి ఎలా ఉన్నారని, ఎలా చదువుతున్నారని వారి క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, రోజువారి దినచర్య గురించి ఆరా తీశారు. హాస్టల్ లో ఉండే మౌలిక సదుపాయాలు బాగున్నాయా, కొత్త మెనూ ప్రకారం భోజనం ఉందా విద్యార్థుల తో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంట గది, డార్మెంటరీ, స్టోర్ రూమ్, బియ్యం, కూరగాయలు, వంటశాలను, పరిశీలించడం జరిగింది. రోజు వారి మెనూ చార్ట్ ను పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే భోజన విషయంలో రుచి, శుభ్రత పాటించాలని అన్నారు. విద్యార్థులతో కలిసి కాసేపు సరదాగా ముచ్చటించారు. విద్యార్థులు ఉండే గదులను, క్లాస్ రూమ్ లను పరిశీలించారు. విద్యార్థులకు రూములను పరిశుభ్రంగా పెట్టుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడుతూ ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు మరియు గురువులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం చాలా బాగుందన్నారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు మంచిగా చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని, ఉన్నత స్థానాలను అధిరోహించ వచ్చని విద్యార్థులకు సూచించారు. చదువు తో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. యూనిఫామ్ ఎన్ని జతలు ఇస్తున్నారు, ఇంకా ఏమైనా కావాలా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమము లో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్ డి ఓ వాసు చంద్ర, ప్రిన్సిపల్ సాయి లత, సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాకుల్ని కొట్టి గద్దలకు వేసేలా కేంద్ర బడ్జెట్..

**-తెలంగాణ వ్యకాసం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య**

**- కెవిపిఎస్ మండల అధ్యక్షులు కే జగన్**

**- కార్పొరేట్ శక్తుల బడ్జెట్ కాదు పేదల బడ్జెట్ కావాలి**

**- బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ మహాధర్నా జయప్రదం చేయాలి**

**- ఈ నెల 10న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా**

**- మహా ధర్నా ఆవశ్యకతపై కొత్తపల్లిలో విస్తృత ప్రచారం**



**యాచారం, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):**

ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కాకుల్ని కొట్టి గద్దలకు వేసే చందంలా ఉందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య, కెవిపిఎస్ మండల అధ్యక్షులు కే జగన్ అన్నారు. కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా ఈనెల 10న ఇందిరా పార్కులో తలపెట్టిన మహా ధర్నా ఆవశ్యకతను వివరిస్తూ కొత్తపల్లిలో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహాధర్నాను జయప్రదం చేయాలని శుక్రవారం నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య, జగన్ మాట్లాడారు. కేంద్ర బడ్జెట్ పేదలను దోచుకుని తినే సంపన్న వర్గాల పరమాన్నమని ఉత్పత్తి రంగంలో ప్రధాన పాత్ర పోషించే శ్రామిక వర్గానికి ఎంగిలి మెతుకుల్లా బడ్జెట్ ఉందని అన్నారు. ఉపాధి హామీ పథకానికి సరైన నిధుల కేటాయింపులు లేకుండా కూలీలకు ఉపాధి ఎలా లభిస్తుందని అన్నారు. వ్యవసాయాన్ని బడా కార్పొరేట్లకు కట్టబెట్టి భూమి ఉన్న రైతుల్ని పెట్టుబడిదారుల వద్ద ఊడిగం చేసేలా ప్రయత్నం చేస్తుందన్నారు. రైతే రాజు అని గొప్పలు చెబుతున్న రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా బడ్జెట్ కేటాయింపులు లేవన్నారు. మరోవైపు ఎరువుల ధరల్ని పెంచుతూ రైతుల నడ్డి విరుస్తుందని చెప్పారు. కార్పొరేట్ శక్తుల బడ్జెట్ కాదని పేదల బడ్జెట్ కావాలన్నారు. బడ్జెట్లో విద్యా, వైద్య, కార్మిక, కర్షక ఇతర అన్ని రంగాలకు మరింత ప్రాధాన్యత ఇవ్వకపోగా వాటన్నిటిని విస్మరించిందని అన్నారు. వీటన్నిటి నేపథ్యంలో జరగనున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# లయోలా స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలి

**- ఎంఆర్పిఎస్ మండలం ఉపాధ్యక్షులు మంద లింగం మాదిగ**

**యాచారం, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):**

ఇబ్రహీంపట్నం లయోలా స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలని మండల ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు మంద లింగం మాదిగ అన్నారు. శుక్రవారం ఆయన యాచారంలో మాట్లాడారు. చదువు చెప్పి విద్యాబుద్ధులు నేర్పాల్సిన వ్యక్తి కామాంధుడుగా మారాడని సమాజంలో మంచి చెడులు చెప్పాల్సిన టీచర్ కామంతో విద్యార్థినిపై అత్యాచార యత్నానికి పాల్పడడం దారుణమని అన్నారు. గతంలోనూ అతనిపై పలు ఆరోపణలు ఉన్నాయని విద్యార్థినిలను లోబర్చుకొని అత్యాచారం చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు దినావణరావు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.



# సైబర్ నేరాలు,మహిళా చట్టాలపై అవగాహనా సదస్సు

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి07(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని శనివారం షీటీం కానిస్టేబుల్ శ్రీనివాస్ సైబర్ నేరాలు,మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, అవగాహనతోనే సైబర్ నేరాల బారిన పడకుండా ఉండగలమని, కావున ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన ఏర్పరచుకొని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని, ఫోన్ లో ఓటిపి గూగుల్ పే ఫోన్ పే కే కెవైసి అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్ స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేయాలన్నారు. సైబర్ క్రైమ్ కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే చేసే రికవరీ చేసే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.బాలికలపై లైంగిక వేధింపులను అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మహిళలు, బాలికలు వేధింపులకు గురైతే 100,181,మహిళల హెల్ప్‌లైన్ నెంబర్ 1098లను సంప్రదిస్తే వెంటనే వారి ఇబ్బందులు తొలగించడానికి పోలీసులు కృషి చేస్తారని తెలిపారు.




# ఝురాసంగంలో ఘనంగా పాత పంటల జాతర





**జహీరాబాద్, ఫిబ్రవరి 07( ప్రజా జ్యోతి న్యూస్ )**

25వ పాత పంటల జాతరలో భాగంగా గురువారం ఝురాసంగం మండల కేంద్రంలోని ఝురాసంగం గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఉదయం 11.30ని లకు గ్రామ పెద్దలు, స్కూల్ టీచర్లు, స్కూల్ పిల్లలు కలిసి ఊరేగింపుగా వచ్చి బండ్లకు పూజలు చేసి జాతరను ప్రారంభించినారు. జాతరలో భాగంగా ఆటపాటలతో, విత్తనాలతో అలంకరించిన బండ్ల ఊరేగింపును గ్రామంలోని వీధి వీధి యందు కొనసాగింది. ఈ జాతరలో గ్రామానికి చెందిన చిన్న, పెద్ద అందరు కలిసి జాతరలో పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో డిడియస్ సూపర్ వైజర్ పూలమ్మ మాట్లాడుతూ డిడియస్ సంఘాలు సురువై 40 సంవత్సరాలు అవుతుంది. గత 25 సంవత్సరాలుగా పాత పంటల జాతర చేస్తున్నాము. మన తిండి, మన ఆరోగ్యం, మన భూములు, మన పశువులు మంచిగా ఉండాలి అనే ఉద్దేశంతో ఈ జాతర్లు చేస్తున్నాము. 2023వ సంవత్సరంను చిరుధాన్యాల సంవత్సరాముగా ప్రభుత్వం ప్రకటించింది .మన భూముల్లో చిరుధాన్యాల పంట లైనటువంటి కొర్రలు, సజ్జలు, తైదలు, జొన్నలు, ఇటువంటివి పెట్టుకోవడం వల్ల బి.పి, షుగర్, గుండె జబ్బుల నుండి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. సర్కార్ ఎరువులు వాడడం వలన భూములు బలం కోల్పోతున్నాయి. అందువల్ల మన భూముల్లో పెంట ఎరువులు, కషాయాలు వేసుకోని భూమిని, వాతావరణాన్ని కాపాడుకోవాలి అన్నారు రైతులు ఏ విధంగా పంటలు పండించుకోవాలి అనేది డిడియస్ కెవికె శాస్త్రవేత్తలు ట్రైనింగ్ ఇస్తారు. మట్టి పరీక్షలు చేయించుకోవాలి. విత్తనాలు కాపాడుకోవాలి. పెంట ఎరువులు, సేంద్రీయ ఎరువులు వేసి పంటలు పండించాలి. పశువుల గురించి ట్రైనింగ్ కూడా ఇస్తాము, డిడియస్- కెవికె యందు పశువుల డాక్టర్ కూడా అందుబాటులో ఉంటారు అన్నారు.గ్రామ రైతు నర్సిములు మాట్లాడుతూ.... చిరుధాన్యాలు తగ్గిపోతున్నాయి, పత్తి పంట ఎక్కువగా పెడుతున్నారు. చిరు ధాన్యాలు పెడితే ధర తక్కువగా ఉన్నది. ప్రభుత్వం చిరుధాన్యాల పంటలకు సబ్సిడి కేటాయించాలి. చిరుధాన్యాల ధరలు పెంచాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జాతర కోఆర్డినేటర్లు వినయ్ కుమార్, మంజుల, గ్రామ సూపర్వైజర్ జనరల్ నర్సమ్మ, డిడియస్ సిబ్బంది ఎస్ నర్సిములు విజయలక్ష్మి, పూలమ్మ, అనురాధ, అల్గోల్ నర్సమ్మ, చిన్న నర్సమ్మ, చంద్రమ్మ, శ్రీలయ, ప్రహ్లాద్,, బాలయ్య, సంపత్, డిడియస్ కెవికె పంటల యాజమాన్య శాస్త్రవేత్త రమేష్ మరియు స్కూల్ టీచర్లు, స్కూల్ పిల్లలు, గ్రామస్తులు డిడియస్ మహిళా సంఘాలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐసీడిఎస్ సూపర్వైజర్

**సిర్గాపూర్ ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను శుక్రవారం నాడు ఐసీడిఎస్ సూపర్వైజార్ సుజాత ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల హాజరు పట్టిక, గర్భిణీలకు, తల్లులకు ఆహార పదార్థాల పట్టికను సైతం పరిశీలించారు. సూపర్వైజార్ సుజాత మాట్లాడుతూ... పిల్లలకు అంగన్వాడీ టీచర్ల విద్యబ్యాసం పిల్లలకు ఆట పాటలతో అండించాలన్నారు.పిల్లలకు, గర్భిణీలకు పెట్టె వంటకాలను పర్శీలించారు. ఆయాలను పిల్లల ఇంటికి పంపించి పిల్లలను తీసుకోరావాలన్నారు. పిల్లలను క్రమం తప్పకుండ అంగన్వాడీ కేంద్రాన్ని పంపాలని తల్లులను కోరారు.



# హనుమాన్ గుడికి దారిని ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు




**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి07(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట మండలంలోని వదలపర్తి గ్రామ ప్రజలు హనుమాన్ గుడి దగ్గరికి వెళ్లేందుకు దారి లేదని స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ రావుకు ఫిర్యాదు చేయగా తహశీల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ మొహమ్మద్,సర్వేయర్ కరుణాకర్ తో శుక్రవారం క్షేత్రస్థాయిలో సందర్శించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ. పాత వదలపర్తి గ్రామలో గల హనుమాన్ గుడి దగ్గరికి వెళ్లేందుకు మరియు పోచారం ప్రాజెక్ట్ కు పశు వులువెళ్లేందుకు దారిని ఏర్పాటు చేశామని పోచారం జలాశయం ముంపు వల్ల పాత వదలపర్తి గ్రామం మునిగిపోవడంతో రైతులు ఈ భూములను వ్యవసాయ పంట పొలాలుగా మార్చి సాగు చేసుకుంటున్నారు.కాగా జలాశయం శిఖం వరకు దారి లేకపోవడంతో పశువుల మేతకు ఇబ్బంది అవుతుందని,చాలా సంవత్సరాలుగా ఇద్దరు రైతులు 95,96 సర్వే నెంబర్ లోని 0-20 గుంటల భూమిని కబ్జా చేసి దారి లేకుండా చేయడంతో గ్రామస్థుల సమక్షంలో పాత నక్షను అనుసరించి దారి ఉన్న ప్రాంతంను గ్రామస్థుల సమక్షంలో పోలీసుల సహకారంతో దారి ఏర్పాటు చేశారు. ఈ దారిని ఏర్పాటు చేసి పశువుల మేతకు సహకరించినందుకు గ్రామస్థులకు రెవిన్యూ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సాయిలు,పోలీసులు చంద్రయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద డాక్టర్ కు అంతర్జాతీయ గుర్తింపు

**-డాక్టర్ చైతన్య**

**రామారెడ్డి ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)**







భారత దేశంలో మొట్టమొదటి గా జరిగిన 8వ అంతర్జాతీయ ఆయుర్వేద కాంగ్రెస్ (కాన్ఫరెన్స్) లో కాలేయ వ్యాధులకి సంబంధించి రీసెర్చ్ స్టడీ పైన ప్రొఫెసర్ డా.అస్మిత వేలె డైరెక్టర్ రిసెర్చ్ డీపీయు పూణే, చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న రామారెడ్డి ఆయుర్వేద వైద్యురాలు డా.చైతన్య రామవాత్ ఎం డీ ఆయుర్వేదిక్ ఈ యొక్క గుర్తింపు పై ఆసుపత్రి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# బంజారాలను సరైన మార్గంలో నడిపిన మహనీయుడు సేవలాల్ మహారాజ్

**-జడ్చర్ల లో సేవాలాల్ మహారాజ్ జయంతి వాల్ పోస్టర్ ఆవిష్కరించిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్**



జడ్చర్ల : ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)

బంజారా జాతి సంచార జీవనం విడి తండాలను ఏర్పాటు చేసుకొని వ్యవసాయ వృత్తిని ఎంచుకొని చెడు అలవాట్లను మాని చదువు వ్యాపారం వైపు నడిపిన మార్గ నిర్దేశకుడు మహనీయుడు సేవలాల్ మహారాజని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు శుక్రవారం జడ్చర్ల పట్టణంలో డెంటల్ ఆసుపత్రి ప్రారంభానికి ఆయన స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం పోలేపల్లి స్టేజిలో ఓ ప్రైవేట్ పరిశ్రమ స్పీకర్ ప్రారంభించారు ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంఘం లంబాడి హక్కుల పోరాట సమితి సేవాలాల్ జయంతి ఆలయ కమిటీ గిరిజన సంఘాల సమైక్య వారు ఏర్పాటుచేసిన సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవ పోస్టర్ను విద్యన సంఘాల నాయకులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తో కలిసి స్పీకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిగ్నల్ గడ్డ వద్ద అంబేద్కర్ కళాభవన్ ఎదురుగా ఉన్న స్థలాన్ని సేవాలాల్ భవన్ నిర్మాణానికి 1000 గజల స్థలం కేటాయించి నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని అదేవిధంగా సిగ్నల్ గడ్డ ప్రాంతంలో అంబేద్కర్ పూలే విగ్రహాల సరసన సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని స్పీకర్ కు గిరిజనలు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ నాయక్, లోకేష్ నాయక్, 9వ వార్డు కౌన్సిలర్ చైతన్య చౌహాన్, సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు గోపాల్ నాయక్, నాయకులు రామచంద్రనాయక్, రాజు నాయక్, వెంకటేష్, బాలకోటి, రమేష్ నాయక్ ,రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# స్క్రాప్ షాపులో మంటలు

**-తప్పిన పెను ప్రమాదం**



నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి)ఫిబ్రవరి 7,(ప్రజాజ్యోతి):



ఎల్లారెడ్డి పట్టణంలో లక్ష్మి టాకీస్ ఎదురుగా అబ్దుల్లాకు చెందిన స్క్రాప్ షాపులో, శుక్రవారం ఉదయం కాటన్ సంచులకు ప్రమాద వశాత్తుగా నిప్పంటుకుని మంటలు చెలరేగాయి. కాలనీ వాసులు దట్టమైన పొగ రావడం గమనించి వెంటనే పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే వచ్చిన అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి వేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. స్క్రాప్ షాపు చుట్టూ ఇండ్లు ఉండటంతో అగ్నిమాపక సిబ్బంది రావడానికి ఏమాత్రం ఆలస్యం చేసిన ప్రమాద తీవ్రత మరింత ఎక్కువగా ఉండేదని స్థానికులు పేర్కొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కనీస పెన్షన్ పెంపు కోసం 10న ఢిల్లీలో ధర్నా

**-కేంద్ర ప్రభుత్వం కనీస పెన్షన్ 5000కు పెంపు కోసం ఫిబ్రవరి 10న ఢిల్లీ లో జరిగే ధర్నాకు బయలుదేరిన ఎన్ పి ఆర్ డి నారాయణ పేట జిల్లా బృందం**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి07:



కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్ 300 నుండి 5000లకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 10న చలో ఢిల్లీ ధర్నాకు బయలుదేరిన ఎన్ పి ఆర్ డి నారాయణపేట జిల్లా బృందం జిల్లా ప్రధాన కార్యదర్శి కాశప్ప మాట్లాడుతూ శుక్రవారం రోజు నారాయణ పేట జిల్లా నుండి బయలుదేరుతున్న సందర్భంగా మాట్లాడుతూ జిల్లా అధ్యక్షురాలు రాధమ్మ మరియు కార్యదర్శి కాశప్ప మాట్లాడుతూ దేశంలో 2011 నుండి పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం 300 రూపాయలు మాత్రమే చెల్లిస్తుంది నిత్యవసర సరుకుల ధరలు 300 రెట్లు పెరిగినవి కానీ పెన్షన్స్ మాత్రం పెంచకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది ధరలు పెరుగుదల సూచికి పెన్షన్స్ అనుసంధానం చేయాలి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిర గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పథకాన్ని వికలాంగులందరికీ వర్తింపు చేయాలి అలాగే ఈ మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి 0.025% కేటాయించడం వికలాంగుల అభివృద్ధికి ఏమాత్రం తోడ్పడదు వెంటనే బడ్జెట్ వికలాంగులకు పెంచాలని అన్నారు.2016 వికలాంగుల పరిరక్షణ చట్టం పట్టిష్టంగా అమలు చేయాలని కోరారు అలాగే వికలాంగులందరికీ అంతోదయ కార్డ్స్ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను గుర్తించి వెంటనే భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలని ఈ సందర్భంగా అన్నారు.రైల్లలో వికలాంగుల ప్రయాణ రాయితీ సౌకర్యాన్ని పునర్దించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల రాయితీలను పొందెందుకు యు డి ఐ డి కార్డునే గుర్తింపుగా పరిగణించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఆర్డీ జిల్లా కోశాధికారి బాబు మరియు జిల్లా నాయకులు రవి,ఉపాధ్యక్షులు కృష్ణ,మల్లేష్ ఉపాధ్యక్షులు రంగయ్య మరియు ఇబ్రహీం వెంకటమ్మ బాబు హనుమంతు జయమ్మ తదితరులు బయలుదేరడం జరిగినది.

# రెండవ స్పెల్ ప్రయోగ పరీక్షలకు సిద్ధం

**-జిల్లా ఇంటర్ విద్య అధికారి రవి కుమార్**

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:



నిజామాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో ప్రయోగ పరీక్షల రెండవ స్పెల్ శనివారం నుండి నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రయోగ పరీక్షలు జరుగుతున్న వెక్టార్ జూనియర్ కళాశాల, ఎస్ ఆర్ జూనియర్ కళాశాల, సత్య ఒకేషనల్ జూనియర్ కళాశాల లను ఇంటర్ విద్య అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఐఈఓ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రం లో జియో ట్యాగింగ్ చేయాలని, కెమరాలు పని చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లకు సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో నిబంధనల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. బాగా చదివే విద్యార్థులకు అన్యాయం జరగవద్దనే ఉద్దేశంతో కెమెరాల ద్వారా హైదరాబాద్ నుండి కమిషనర్ పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజియుద్దీన్ అస్లామ్, కనకమహాలక్ష్మి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలో మరో 15 కేంద్రాలను తనిఖీ చేశారు.

# మహిళా సాధికారత కోసం కృషి

**-గిరిజన గురుకుల డిగ్రీ విద్యార్థులతో సెమినార్**

**-రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు**

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

మహిళా సాధికారత కోసం విద్యా కమిషన్ ద్వారా అనేక సంస్కరణలు తీసుకురానున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ కేవెల్ విశ్వేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు ఆయన నగరంలోని గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులతో వెబ్ సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల బొటని లెక్చరర్ ద్యావతి మౌనిక వెబ్ సెషన్ ను ప్రారంభించారు. గిరిజన మహిళల విద్య కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ నివేదిక రూపకల్పన చేసే పనిలో ఉన్నామని కమిషన్ సభ్యుడు విశ్వేశ్వర రావు ప్రకటించారు. గిరిజన మహిళల్లో ఉన్నత విద్యాభ్యాసం మరింత పెంచేందుకు తీవ్రమైన కృషి చేస్తామని వెల్లడించారు. ఉన్నత విద్య ద్వారా గిరిజన మహిళలకు దక్కుతున్న ఫలాలపై ఆయన వివరణ ఇచ్చారు. విద్యార్థుల సమస్యలు ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. గురుకులాలను మరింత మెరుగుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని,అందుకోసం తమ నివేదిక కూడా ప్రామాణికం కాబోతుందని ఆయన పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సైదా జైనబ్,అధ్యాపకురాలు మౌనిక,దీపిక,అక్షిత పాల్గొన్నారు.

# హాస్టల్లో .నిద్ర చేయడంతో విప్లవాత్మక మార్పులు తథ్యం







**-నాణ్యమైన గుణాత్మక విద్య, నూతన మెనూ పగడ్బందీగా అమలు**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి )ఫిబ్రవరి-07,

హాస్టల్లో .నిద్ర చేయడంతో విప్లవాత్మక మార్పులు తథ్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శుక్రవారం రాత్రి మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో జిల్లా కలెక్టర్ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకులం లో రాత్రి బస చేశారు.అంతకు ముందు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. హాస్టల్ పరిసరాలు, వంటగది, స్టోర్ రూమ్, భోజనం తయారీ చేసే విధానాన్ని పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అక్కడే భోజనం చేసిన కలెక్టర్.. వారికి తగు సలహాలు, సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకులంలో 540 విద్యార్థులు వసతి పొందుతున్నారని జిల్లాలో హాస్టల్లోని భోజన నాణ్యత మెరుగైందని,విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా విద్యార్థుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేవని ఆయన తెలిపారు. ప్రస్తుతం105 హాస్టల్లో మెరుగైన వసతులు ఉండేలా జిల్లా అధికారులు అంతా పనిచేశారని, జిల్లాస్థాయిలో అయ్యే వసతుల ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని త్వరలో పరీక్షలు ఉన్నందున విద్యార్థులలో ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు పని చేస్తున్నామని తెలిపారు. విద్యలో అత్యంత వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఇటు ఉపాధ్యాయులకు విద్యా బోధనపై అవగాహన కల్పిస్తూ తల్లిదండ్రులతో మాట్లాడి జిల్లాలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్, శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యున్నతికి స్వచ్ఛంద సంస్థల చేయూత అభినందనీయం

**- రామన్నగూడ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ**



చేవెళ్ల ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి):

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద బడుగు బలహీన విద్యార్థుల అభ్యున్నతికి స్వచ్ఛంద సంస్థల కృషి అభినందనీయమని ప్రాథమికోన్నత పాఠశాల రామన్నగూడ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ అన్నారు. లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ వారు శుక్రవారం రోజు పాఠశాలలో విద్యను %ఖ%భ్యసించే విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు మరియు ఇతర స్టేషనరీని సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ సంస్థ చైర్మన్ కౌముది నాగరాజ్ గారు మాట్లాడుతూ... పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థుల శ్రేయస్సుకు తాము నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. వారికి అవసరమైన సామాగ్రిని అందించడంతోపాటు జీవన నైపుణ్యాల విద్యను అందించడానికి కూడా తమ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. శుక్రవారం చేవెళ్ల మండలంలోని దేవుని ఎర్రవల్లి ఊరెల్లా నేలట సింగప్ప కూడా మరియు రామన్నగూడ లోని పాఠశాలల్లో విద్యనభ్యసించి విద్యార్థులందరికీ నోటు పుస్తకాలతో పాటు వారికి అవసరమైన ఇతర స్టేషనరీ సామాగ్రిని అందివ్వడం జరిగింది. ఈరోజు మొత్తం 800 నోటు పుస్తకాలు మరియు 170 స్టేషనరీ కిట్లను అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ సంస్థ మేనేజర్ శ్రీనివాస్ గౌడ్ తో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

# బడిలో నీటి కష్టాలు కాంట్రాక్టు నిర్లక్ష్యం








**-అమ్మ ఆదర్శ పనులు సగం పనులే**

**-మూత్రశాలలు మరుగుదొడ్ల లేక విద్యార్థులకు ఇబ్బంది**

**-విద్యార్థి తల్లిదండ్రుల ఆందోళన**

బషీరాబాద్ జనవరి07 ప్రజా జ్యోతి

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తామని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి కల్పిస్తామని ప్రభుత్వం చెప్పింది కానీ కాంట్రాక్టు నిర్లక్ష్యం వల్ల అమ్మ ఆదర్శ పనులు సగం వరకే కాబట్టి విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. విద్యార్థి తల్లిదండ్రులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బషీరాబాద్ మండలం ఎక్మాయి ప్రాథమిక పాఠశాల (హరిజనవాడ)లో సుమారు 40 మంది విద్యార్థులు ఉండగా ఈ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా సుమారు రూపాయలు ఆరు లక్షల నిధులు మంజూరు అయ్యాయి, ఇట్టి పనులు కాంట్రాక్ట్ త్రాగునీటికి, మరుగుదొడ్లకు ఫ్లోరింగ్ , వర్క్ చేయడం జరిగింది ఈ పనులకు సుమారు ఒక లక్ష 50 వేల రూపాయలు నిధులు ఇవ్వడం జరిగింది. కానీ విద్యార్థులకు త్రాగడానికి నీటి సమస్య తీరలేకపోయింది, మరుగుదొడ్లు టాయిలెట్స్ సగం పనులు చేయడంతో విద్యార్థులు నాన్న ఇబ్బందులు పడవలసి వస్తుంది. విద్యార్థులు మంచినీరు త్రాగడానికి స్కూల్ బయటికి వెళ్లాలి మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత కడుకోవడానికి త్రాగడానికి బయట మినీ ట్యాంకిలో నీరు తాగడంతో విద్యార్థులకు జ్వరాలు కూడా రావడం జరిగింది .ఇట్టి విషయాన్ని విద్యార్థి తల్లిదండ్రులు తెలుసుకొని పాఠశాలకు వచ్చి అమ్మ ఆదర్శ పనులు పూర్తి చేయలేకపోయారు కాబట్టి మొత్తం పనులు పూర్తయిన తర్వాతనే మిగతా నిధులు ఇవ్వాలని అన్నారు, కాంట్రాక్టర్ మిగతా డబ్బులు ఇస్తేనే పనులు చేస్తామని అనడంతో విద్యార్థి తల్లిదండ్రులు కాంట్రాక్టర్ తో గొడవ పడడం జరిగింది, మిగతా పనులన్నీ సక్రమంగా పూర్తి చేస్తేనే నిధులు ఇవ్వాలని టీచర్స్ కు విద్యార్థి తల్లిదండ్రులు తెలియజేశారు.పాఠశాలకు సంబంధించిన అమ్మ ఆదర్శ పనులు పూర్తి అయితేనే మిగతా నిధులు ఇస్తామని టీచర్స్ అన్నారు.

# బీసీల పోరాటం ఆగదు

**-రాజ్యాధికారం కోసమే మా పోరాటం**

**-మన ఆలోచన వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు**



ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి

నాగోల్ లోని బండ్లగూడ పరిధిలో జరిగిన వివిధ కులాల ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా మనఆలోచన ఆధ్వర్యంలో నాగోల్ లోని, మన ఆలోచన ప్రధానకార్యాలయ%శ%లో, మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు అధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేమెంతో మాకు అంత వాటా ఇవ్వాలని అన్నారు జనాభా దామాషా ప్రకారం చట్టసభలలో 56 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఈ సందర్భంగా అన్నారు , ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో సభా అధ్యక్షులు, పోల్కం లక్ష్మీనారాయణ హైకోర్టు సీనియర్ న్యాయవాది, శ్రీనివాస్ ముదిరాజ్ .దేవేందర్ జి , దొంత ఆనందం, పృధ్వీరాజ్ ముదిరాజ్ అమరేందర్ ముదిరాజ్ , ఎస్. రవీందర్ ముదిరాజ్ , మరియు ముదిరాజ్ కుల మేధావులు, విద్యావేత్తలు, బీసీ ఉద్యమ కారులకు పాల్గొనడం జరిగింది ముదిరాజ్ కులస్తుల సమావేశం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు

# డ్రీమ్స్ బిగ్ బాక్స్ క్రికెట్ అకాడమీ ప్రారంభం



పరిగి, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):
పరిగి పట్టణములో శుక్రవారం డ్రీమ్స్ బిగ్ బాక్స్ క్రికెట్ అకాడమీ సీనియర్ నాయుకులు మీర్ మెహమూద్ అలి ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్రీమ్స్ బిగ్ బాక్స్ క్రికెట్ అకాడమీ నిర్వాహకులు అఫ్రోజ్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న మాజీ కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలి, మౌలానా, రవికుమార్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, అబ్దుల్ బషీర్ కు పూలమాలలు శాలులను కప్పి స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ పరిగి లో క్రికెట్ అకాడమీ ఏర్పాటు కావడం మంచి విషయమని, మన ప్రాంతం నుండి క్రికెట్ లో యువకులు రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయికి ఎదిగే విధంగా కృషి చేయాలని అన్నారు.

# బాలిక మృతి పట్ల కుటుంబ సభ్యులను పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



తిమ్మాజీపేట ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)
ఫరూక్ నగర్ వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ కూతురు ఏంజెల్ రోజ్ పదకొండు సంవత్సరాల బాలిక బుధవారము రోజు రాత్రి అకస్మాత్తుగా గుండె పోటుతో మరణించిన విషయం తెలిసిందే. శుక్రవారం రోజు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి చనిపోయిన బాలిక కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించి సానుభూతి తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న వయసులో గుండెపోటు తో మరణించిన విషయాన్ని తనకు ఎంతో బాధించిందన్నారు. తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ కుమార్,మాజీ జడ్పీటీసీ సభ్యులు కృపానందం,మాజీ ఎంపీపీ తూడి రవీంద్రనాథ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్,మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పీ స్వామి,సోదరుడు ప్రశాంత్ కుమార్,దానం శేఖర్,డాక్టర్ సాయి బాబా, తదితరులు ఉన్నారు.



# తెలంగాణ మహిళ ఉద్యమకారుల శిక్షణ శిబిరం విజయవంతం చేయాలి

**-తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్**
**-యాదగిరి**



రాయపోల్ ఫిబ్రవరి 7 ప్రజాజ్యోతి
తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ ఉద్యమకారుల మహిళా వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ మహిళా ఉద్యమకారుల శిక్షణ శిబిరంను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు. శుక్రవారం చిక్కుడపల్లి కార్యాలయంలో మహిళ ఉద్యమకారుల శిక్షణ శిబిరం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ ఉద్యమకారుల మహిళా వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ మహిళా ఉద్యమకారుల శిక్షణ శిబిరం సత్యనారాయణపురం కాలనీ, పీర్జాదిగూడ, మేడిపల్లి, ఉప్పల్ హైదరాబాదులో ఈనెల 9వ తేదీ ఆదివారం ఉదయం 8:00 గంటల నుంచి రాత్రి 8:00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.గత 15 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో నిజమైన ఉద్యమకారులకు గుర్తింపు లేదన్నారు. రాబోయే రోజులలో తెలంగాణ ఉద్యమకారుల పాత్ర రాజకీయ, ఆర్థిక, రాజ్యాంగ రక్షణ, మూఢ విశ్వాసాలు, కుల మత విభేదాలు, ఉద్యమకారుల హక్కుల గురించి మహిళ ఉద్యమకాల శిక్షణ శిబిరంలో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ శిబిరానికి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రఫుల్ రామిరెడ్డి,కోశాధికారి చర్చల చంద్రన్న ప్రసాద్, ఉద్యమ కళాకారుల వేదిక అధ్యక్షులు పెద్ద యాదగిరి, ప్రధాన కార్యదర్శి డోలక్ యాదగిరి,రాష్ట్ర నాయకులు గంగిరాజు,కొమ్ము శంకర్,లెల్లె సురేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

**-తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు**
**-ఘనంగా రాష్ట్ర స్థాయి సర్వసభ్య సమావేశం**
**-రాష్ట్ర కమిటీ చే ప్రమాణ స్వీకారం చేయించిన బాలగంగాధర్ తిలక్**



ఎల్బీనగర్ ప్రతినిధి
తెలుగు జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం అని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు అన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తృతీయ వార్షికోత్సవ సందర్భంగా విజయవాడలో రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుంచి జర్నలిస్టులు తరలివచ్చారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. సభకు సీతారామరాజు సభాధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మేడవరపు రంగనాయకులు మాట్లాడుతూ ఐక్యత, సంక్షేమం, భరోసా నినాదాలతో ఏర్పాటైన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం జర్నలిస్టుల సంక్షేమానికి, అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. ఉత్తమ జర్నలిస్టులను గుర్తించి, వారిని గౌరవించి అభినందించడం బాధ్యతగా పేర్కొన్నారు. త్వరలోనే ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అనివార్యకారణాలతో గత ఏడాది నిలిచిపోయిన ఉగాది పురస్కారాలు ప్రధానోత్సవం మరియు ఈ ఏడాది ఉత్తమ జర్నలిస్టులకు పురస్కారాలు రెండు కలిపి ఉగాది పండుగ లోగా అవార్డులు మరియు రివార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో పనిచేసే జర్నలిస్టులకు సంక్షేమ ఫలాలు అందేలా జర్నలిస్టు కార్పోరేషన్, జర్నలిస్టులపై జరిగే దాడులు నివారించేందుకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా గత ఏడాది నిర్వహించిన కార్యక్రమాలు, భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ పూర్వపు కార్యదర్శి, తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్ రాష్ట్ర కమిటీని ప్రకటించి వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర అధ్యక్షులుగా మేడవరపు రంగనాయకులు, ప్రధాన కార్యదర్శిగా బోడపాటి సుబ్బారావు, కోశాధికారిగా చెవుల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా కోయా రామారావు, వంగపాటి శివ, ఎం విజయభాస్కర్, నాగశెట్టి సీతారామరాజు, జాయింట్ సెక్రటరీగా బి శ్రీను నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గోగులమూడి విజయ్ కుమార్, గౌరవ సలహాదారులుగా రాజుపాలెం కోటేశ్వరరావు, న్యాయ సలహాదారులుగా దద్దాల జగదీష్, కార్యవర్గ సభ్యులుగా ఆదెపు శ్రీమాన్, ప్రసన్న కుమార్, శ్రీనివాస్ లు గా ప్రమాణం శ్రీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీకి బాలగంగాధర్ తిలక్ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి జర్నలిస్టులకు మంచి చేయాలని అభిలషించారు.

# పెద్దమ్మ పోచమ్మ ఆలయ 20వ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 7(ప్రజా జ్యోతి )



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ ఎస్ ఆర్ నాయక్ నగర్ లోని పెద్దమ్మ పోచమ్మ ఆలయ 20వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ సభ్యుల ఆహ్వాన ముఖ్య అతిథులుగా పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో మరియు సుఖ:సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొబ్బా రంగ రావు మాజీ కౌన్సిలర్, గోపాల్ రెడ్డి, ప్రసాద్, చారి, సీతారామ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి, హరి కిరణ్ పటేల్, భాస్కర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, కరణ్ , చారి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలే పెద్ద డ్రామా

-ప్రజలపై కాంగ్రెస్ ది కపట ప్రేమ
-ఇప్పుడు లోకల్ బాడీ
-ఎన్నికలలో ఓట్ల కోసం పాట్లు
-మళ్లీ ఓట్ల కోసం గ్రామాలకొచ్చే కాంగ్రెస్ నేతలను నిలేయాలి
-మాజీ ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి




ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలే పెద్ద డ్రామా అని మాజీ ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో అలివిగాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. గద్దెనెక్కగానే మాట మార్చి ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ కు వెన్నతో పెట్టిన విద్య అని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఇచ్చే ఎన్నికల హామీలు ఒక నాటకమని ఆ పార్టీ నేతలు చెప్పే మాటలు పచ్చి బూటకమని జీవన్ రెడ్డి మండిపడ్డారు.ఇప్పుడు లోకల్ బాడీ ఎన్నికలలో ఓట్ల కోసం కాంగ్రెస్ పాట్లు పడుతోందని,మరోమారు ప్రజలను ఏమార్చ డానికి పగటి వేషాలు వేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అంటేనే అవినీతి గని,దేశానికి పట్టిన శని అని ఆయన అన్నారు. నమ్మి ఓటేసిన చేతినే కాటేసే కాలనాగు కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. మళ్లీ ఓట్ల కోసం గ్రామాలకొచ్చే కాంగ్రెస్ నేతలను నిలేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఆరు గ్యారెంటీలు ఎందుకు అమలు చేయలేదని తిరగబడాలని, గ్రామ పొలిమేరలు దాటే వరకూ తరిమి కొట్టాలన్నారు. డిసెంబర్ 9,2023 కు రుణమాఫీ చేస్తామన్నరు చేయలేదని,ఆగస్ట్ 15,2024 వరకు రుణమాఫీ అని చెప్పిన మాట మార్చాడన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మోసాన్ని ఎండగట్టాలి అని ఆయన సకల జనులకు విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఈ హామీలు ఏమయ్యాయో ఆ ఇందిరమ్మకే తెలియాలని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. 420 దొంగ హామీలు ఇచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందన్నారు. 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారని ఆయన మండిపడ్డారు. గ్రామ సభలల్లో హామీల గురించి ప్రశ్నించిన రైతులను పోలీసులతో, కాంగ్రెస్ గుండాలతో కొట్టిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏరు దాటాక తెప్ప తగలేసే రకమని ఆరోపించారు. అందరి జాతకాలు పింక్ బుక్ లో ఎక్కిస్తున్నామని, వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని వడ్డీతో సహా చెల్లిస్తామని అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ను స్థానిక ఎన్నికల్లో నిలదీయాలన్నారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కామాను చెడిపేసి ఫుల్ స్టాఫ్ ఎందుకు పెట్టారో బీసీ కాంగ్రెస్ నేతలపై తిరగ బడాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల పోరులో కాంగ్రెస్ జీరో కావడం ఖాయమన్నారు.ఈ విలేకరుల సమావేశంలో మాజీ మేయర్ దండు నీతూకిరణ్, మాజీ జడ్పీ చైర్మన్ విఠల్ రావు, నగర అధ్యక్షులు సిర్ప రాజు తదితరులున్నారు.

# స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్టాపనకై విరాళాల సేకరణ పత్రాల ఆవిష్కరణ

-వివేకానంద విరాళాల సేకరణ పత్రాలను ఆవిష్కరించిన నేరడగం సిద్ధలింగేశ్వర మహాస్వామి
-మఖ్తల్ కేంద్రములో వివేకానంద విగ్రహం స్థాపించడం అందరికీ ఆదర్శనీయం: నేరడగం పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠం పీఠాధిపతులు పంచమ సిద్దలింగస్వామి
-విగ్రహ ప్రతిష్ఠకు తనవంతుగా ఆర్థిక సహకారం అందించి ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని కోరిన స్వామిజీ



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని స్వామి వివేకానంద చౌరస్తాలో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ తెలిపారు. వివేకానంద విగ్రహ ఏర్పాటుకై చాలా మంది శ్రేయోభిలాషులు విగ్రహ దాతలుగా ముందుకు వచ్చినప్పటికీ మఖ్తల్ పట్టణ పరిసర గ్రామ ప్రజలు యువకులు విద్యార్థులందరీ భాగస్వామ్యంతోనే విగ్రహ ఏర్పాటు జరగాలనే భావనతో అందరి సహకారంతోనే విగ్రహ ఏర్పాటు చేయాలని సంఘపరివార సభ్యులందరూ కలిసి నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరంసంఘ పరివార క్షేత్రాల సభ్యులు అంతా కలిసి నేరడగం మఠం సందర్శించి శ్రీ సిద్ధలింగేశ్వర స్వామి చేతుల మీదుగా వివేకానంద విగ్రహ ప్రతిష్టాపన విరాళల సేకరణ పత్రాలు విడుదల చేశారు. అనంతరం స్వామిజీ మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఆధ్యాత్మిక, సేవ భావనలలో మఖ్తల్ ప్రాంతం చాలా ప్రాముఖ్యత కలిగి ఉన్నదని అలాంటి ప్రాంతంలో స్వామి వివేకానంద విగ్రహం లేదన్న వెలితి ఉండేదని అలాంటిది ఆ స్వామి విగ్రహ ప్రతిష్టాపన విరాళాల సేకరణ కార్యక్రమం తమ చేతుల మీదుగా ప్రారంభం చేయించడం నిజంగా ఆనందంగా ఉందని అన్నారు. ఈ అవకాశాన్ని తనకు కల్పించిన ఏబీవీపీ వారిని సంఘ పరివార క్షేత్రాల సభ్యులను అభినందిస్తున్నామని అన్నారు. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో యువత ఎన్నో పెడు దారులు పడుతూ తమ జీవితాన్ని చిన్నాభిన్నం చేసుకుంటున్నారని స్వామి వివేకానంద జీవితాన్ని వారి బోధనలను ఆదర్శంగా తీసుకున్నట్లయితే సామాజికంగా వ్యక్తిగతంగా కూడా చాలా ఉపయోగకరమైన జీవితం గడపవచ్చని సూచించారు. దేశ విదేశాలకు భారతదేశ కీర్తిని ప్రసరింప చేసిన స్వామి వివేకానంద విగ్రహ నిర్మాణానికి తన వంతుగా కొంత ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నామని మఖ్తల్ పట్టణ మరియు పరిసర గ్రామ ప్రజలు యువకులు విద్యార్థులు అందరూ కూడా విగ్రహ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏబీవీపీ సభ్యులు స్వామి వారిని సత్కరించి వివేకానంద చరిత్ర పుస్తకాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సంఘ పరివార క్షేత్రాల సభ్యులు కావలి వెంకటేష్ , చంద్ర శేఖర్ , అంజనేయ రెడ్డి , కుర్మయ్య , కాంత్ కుమార్ , వినయ్ ,శరణ్ , సందీప్ , నాని,రాహుల్,మూర్తి,రాజేష్,అక్షయ్ నేరడగం గ్రామస్తులు స్వామి భక్తులు పాల్గొన్నారు.

# విశ్వవ్యాప్తంగా ప్రతిభ చాటుతున్న నారాయణ విద్యార్థులు



అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 07( ప్రజా జ్యోతి)

నారాయణ పాఠశాలల విద్యార్థులు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ నారాయణ విద్యాసంస్థల కీర్తి ప్రతిష్టలను విశ్వవ్యాప్తం చేస్తున్నారు. 2024 లైవ్ ఇన్ ఏ హెల్తీ స్పేస్ పోటీ పరీక్షలను ప్రపంచవ్యాప్తంగా నిర్వహించగా అందులో బంగ్లాదేశ్, బల్గేరియా, కెనడా, ఐస్లాండ్, ఇండియా, ఇండోనేషియా, పాకిస్తాన్, పేరూ, రొమేనియా, టర్కీ, యునైటెడ్ స్టేట్స్ వంటి 11 దేశాలకు చెందిన 9,028 మంది విద్యార్థులు పాల్గొనేందుకు 1641 ఎంట్రీలతో రావడం జరిగింది.ఈ పోటీల్లో సృజనాత్మకత వినూత్న పని ఎన్ఎస్ఎస్ ( నాసా) ప్రాజెక్టులో హయత్ నగర్ బ్రాంచ్ నారాయణ స్కూల్ 8వ తరగతి లార్జ్ గ్రూప్ విద్యార్థులు డి, లక్ష్మీ ప్రణతి, బి. చైత్ర, ఎస్. హర్షిత్, జి.రిషి వర్ధన్, సాక్ష్యం సింగ్, వి. చంద్రబోస్, జి. గౌతమ్ రెడ్డి,జె. సాయి చరణ్,స్వాస్థ్య ప్రాజెక్టు పేరుతో, డి లక్ష్మీ ప్రణతి అంతరిక్ష పోషణ్ అనే ప్రాజెక్టును రూపొందించారు. ఇందుకుగాను నారాయణ పాఠశాల విద్యార్థులకు 2024 లైవ్ ఇన్ ఏ హెల్తీ స్పేస్ డిజైన్ పోటీల్లో ద్వితీయ బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా అత్యద్భుత ప్రతిభ చాటిన విద్యార్థులను, ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను హయత్ నగర్ నారాయణ పాఠశాల ఏజీఎం రవీంద్రబాబు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోనూ ప్రతిభ దాగి ఉంటుందని, వారి నైపుణ్యాన్ని బయటకి తీస్తే వారు ప్రతిభావంతులుగా మారుతారని నారాయణ పాఠశాలల విద్యా సంస్థ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల హయత్ నగర్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ లావణ్య రెడ్డి, అకాడమిక్ డీన్ నాజిర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ ఎఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిది

-అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ
-లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ప్రొసీడింగ్ అందజేత



నాగర్ కర్నూల్ మార్క్ 7( ప్రజా జ్యోతి ప్రతినిధి)

ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి పీడిత తాడిత పేద ప్రజలకు భరోసాగా నిలుస్తున్న సిఎంఆర్ఎఫ్ ఫండ్ ఒక సంజీవ వరప్రదాయినిగా పేద ప్రజలకు పనిచేస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో వివిధ రోగాలతో బాధపడుతున్న వివిధ మండలాలకు చెందిన వారికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు స్థానిక మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులతోపాటు వివిధ మండలాలకు చెందిన నాయకులతో కలిసి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ సి ఎం ఆర్ ఎఫ్ తో పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడంతోపాటు ప్రాణాలు కాపాడడం జరుగుతుందని సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరంతో పాటు భరోసా కల్పిస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని తాడిత పీడిత ప్రజలకు తెలంగాణ రాష్ట్రం పేద ప్రజల సంక్షేమ కోసం అహర్నిశలు పాటుపడుతుందని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. అదే మాదిరిగా లక్షలు ఖర్చు చేసి కార్పొరేటర్ స్థాయిలో వైద్యం చేయించుకోలేని వారికి సీఎంఆర్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులతోపాటు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు